

# జగనాసుర వధ

## ఎందుకు?

గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో అన్ని వ్యవస్థలు చతికిలబడ్డాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు కనుచూపుమేరలో కనిపించవు. వ్యవసాయ రంగం కుదేలైంది. రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. విలువలేని విధానాలతో కీలకమైన విద్యారంగం గందరగోళంలో పడింది. ప్రభుత్వ బకాయిలు భారీగా పేరుకు పోవడంతో వైద్య రంగం చతికిలబడి సగటు జీవి విలవిలలాడుతున్నాడు. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్నవి రాష్ట్రం వదిలి పారిపోవడంతో పారిశ్రామికరంగం అస్తవ్యస్తమైంది. ప్రభుత్వ మోసపు వైఖరితో సంక్షేమం తీవ్ర సంక్షోభంలో పడింది. అసమర్థ ఆర్థిక నిర్వహణతో ఆర్థిక వ్యవస్థ అప్పులమయమై ఛిన్నాభిన్నమైంది. నిష్పక్షపాతంగా ఉండాల్సిన అధికార యంత్రాంగం 'జీ హుజూర్' అంటూ న్యాయాన్ని, చట్టాలను మంటగలిపింది. న్యాయ వ్యవస్థ కూడా అధికారగణం వికృత చేష్టల బారినపడింది. వెరసి.. సగటు జీవి అన్నివిధాలా బలయ్యాడు.

ఈ రాక్షస క్రీడ నుంచి ప్రజలకు ఊరట లభించాలంటే జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13. ప్రజలు ఆలోచించాలి. చేయి చేయి కలిపి కదం తొక్కాలి. గుర్తుంచుకోండి.

*ఇక మిగిలింది 12 రోజులే!*





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# మలి సంతకం 'భూ' రద్దు దస్త్రంపైనే!



ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ చట్టంతో -ప్రజల వ్యక్తిగత అస్తులను సైతం కొల్లగొట్టడానికి వైసీపీ ప్రభుత్వం కుట్రపన్నింది. దేశంలో ఎక్కడా లేనట్టి చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల ఆస్తులు కొల్లగొట్టాలనుకోవడం దారుణం, హేయం. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తం కావాలి. తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న ఆస్తులపై ఇప్పటికే జగన్ తన చిత్రాలను ముద్రించుకుని సంకేతాలిస్తున్నాడు. ప్రజలు దీనిని ప్రతిఘటించకపోతే ప్రమాదం. కూటమి అధికారంలోకి వస్తే -ప్రమాదకర భూహక్కు చట్టం రద్దు దస్త్రంపైనే మలి సంతకం చేస్తా. జగన్‌ది డ్రైవింగ్ తెలియని రివర్స్ పాలన. ప్రజల ఆస్తులూ దోచేందుకే టైట్లింగ్ యాక్ట్ తెచ్చాడు జగన్.

- ప్రజల ఆస్తులూ దోచేందుకే టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు
- జగన్‌కు ఓటేస్తే ప్రయివేట్ ఆస్తులు గోవిందా..
- ప్రమాదకరమైన చట్టం తెచ్చిన జగన్ క్షమాపణ చెప్పాలి
- రాజధాని పేరు చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం
- జగన్‌ది డ్రైవింగ్ తెలియని రివర్స్ పాలన
- సంక్షేమం అభివృద్ధి సమ్మిళితంగా కూటమి మేనిఫెస్టో
- బీసీలు, ఆడబిడ్డల అభ్యున్నతికి పెద్దపీట
- సంపద సృష్టించి అన్నివర్గాలకూ సంక్షేమమిస్తా
- ఆయారాం, గయారాంలకు టీడీపీలో చోటులేదు
- చీరాల ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన
- ఎన్నికల సభకు పోటెత్తిన జన కెరటం

- వివరాలు 2 పేజీలో..

## రాయచోటి, కడపలో ప్రజాగళం నేడు

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా గురువారం ప్రజాగళం సభలు అన్నమయ్య జిల్లా రాయచోటి, కడప జిల్లా కడపలోనూ నిర్వహించనున్నారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ బేగం పేట నుంచి విమానంలో బయలు దేరి కడప చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి రాజధాని ఫంక్షన్ హాల్ గ్రౌండ్స్‌లో ల్యాండవుతారు. రోడ్డుమార్గంలో రాయచోటి టౌన్‌లోని బంగ్లా సర్కిల్‌కు చేరుకుని -ప్రజాగళం సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం 3.30నుంచి 5గంటల వరకూ జరిగే సభ అనంతరం తిరిగి రోడ్డు మార్గంలో రాజధాని ఫంక్షన్ హాల్‌కు చేరుకుని, హెలికాప్టర్ ద్వారా కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. కడపలోని డిసిసిబి జంక్షన్ నుంచి సెవెన్ రోడ్డు సర్కిల్ వరకూ రోడ్డు షో నిర్వహించి, అక్కడే ప్రజాగళం బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. రాత్రి 7గంటల నుంచి 8.15 వరకూ సభలో పాల్గొన్న అనంతరం 8.45కు కడప విమానాశ్రయం నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

## జగన్ దుబారా అరికడితే దండిగా సంక్షేమం!

- వివరాలు 4 పేజీలో..

## 91 కౌంట్‌డౌన్ కామెంట్రీ



సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల బహిరంగ లేఖ రాస్తూ.. అందులో జగన్‌కు 'నవ సందేహాలు' సంధించారు. షర్మిల ప్రశ్నలకు సమాధానం చెప్పని వైసీపీ.. రొటీన్‌గానే చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ షర్మిల చదువుతోందంటూ దాటవేశారు.

జ.మో.రె-ను నిలదీస్తూ
షర్మిలమ్మ నవప్రశ్నలు!
జలగన్నకు గుండెలలో
దిగెనుకదా గునపాలు!!

అ మాటకు ఒక్క మాట
లేదు కదా.. జగను నోట!
ఆ-మాటా.. ఈ-మాటపై
స్పందింమను 'షాడో'లట!!

అటు తిరిగి ఇటు తిరిగి
చంద్రబాబే టార్గెట్టు!
'గాలి'గాళ్ల దుమారాలు
బాబు ముందు తీసికట్టు..!!

తప్పులపై తప్పుచేస్తూ
వెళ్తున్నడు ఒంటరి!
విధ్వంసపు వైరాగ్యం
ముసురుకున్న డింగరి!!

-మహాదేవ

# వైసీపీని భూస్థాపితం చేస్తాం



- జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే
- విజనరీ, ప్రిజనరీకి మధ్య తేడాను గుర్తించాలి
- వందరోజుల్లో యువత కోసం స్కిల్ డెవలప్ మెంట్ మళ్లీ తెస్తాం
- టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి
- నెల్లూరు యువగళం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్

5

## ఒక్క ఛాన్స్ అయిపోయింది.. జగన్‌ను ఇంటికి పంపడమే మిగిలింది



- ఛాన్సు ఇచ్చినందుకు రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాడు
- జగన్ గ్రాబింగ్ యాక్టు నెపం కేంద్రంపై నెట్టేసే కుట్ర
- కూటమి పాలన మొదలైన 100 రోజుల్లోనే గంజాయి మూలాలకు ముకుతాడు
- సెజ్ బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తాం
- అచ్యుతాపురం వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్

13

## ప్రజా ఆమోదయోగ్యంగా కూటమి మేనిఫెస్టో

- వృథా ఖర్చులు నియంత్రించి ఆదాయాలు పెంచుతాం
- పరిశ్రమలు, అగ్రికల్చర్, ఆక్వాకల్చర్‌లను అభివృద్ధి చేస్తాం
- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

- వివరాలు 12 పేజీలో..

## గాజు గ్లాసు గుర్తుపై.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి

- ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న వైసీపీ అభ్యర్థులు ఎంవివి సత్యనారాయణ, మేకపాటిలపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల కమిషన్‌ను కోరిన వర్ల రామయ్య

12

## మేనిఫెస్టోతో రైతులకు పూర్వ వైభవం

- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం
- పంటకు తోడుగా పాడి అభివృద్ధి
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

13





# మలి సంతకం 'భూ' రద్దు దస్త్రంపైనే!

- ప్రజల ఆస్తులూ దోచేందుకే టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు
- జగన్‌కు ఓటేస్తే ప్రయివేట్ ఆస్తులు గోవిందా..
- ప్రమాదకరమైన చట్టం తెచ్చిన జగన్ క్షమాపణ చెప్పాలి
- రాజధాని పేరు చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం
- జగన్‌ది డ్రైవింగ్ తెలియని రివర్స్ పాలన
- సంక్షేమం అభివృద్ధి సమ్మిళితంగా కూటమి మేనిఫెస్టో
- బీసీలు, ఆడబిడ్డల అభ్యున్నతికి పెద్దపీట
- సంపద సృష్టించి అన్నివర్గాలకూ సంక్షేమమిస్తా
- ఆయారాం, గయారాంలకు టీడీపీలో చోటులేదు
- చీరాల ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన
- ఎన్నికల సభకు పోటెత్తిన జన కెరటం

చీరాల (చైతన్య రథం): 'ఇప్పటివరకూ బలవంతపు సెటిల్‌మెంట్లతో ఆస్తులు రాయించుకున్నారు. ఇప్పుడు కొత్తగా ల్యాండు గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు జగన్. ఇదివరకు ఆస్తి లాక్కోడానికి బెదిరించేవాళ్ల, ఇప్పుడిక రికార్డులే మార్చేస్తారు. జగన్ వస్తే జనం ఆస్తులు గోవిందా' అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు హెచ్చరించారు. ప్రమాదకరమైన చట్టం తెచ్చిన జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. తాము అధికారంలోకి రాగానే భూహక్కు చట్టం రద్దు దస్త్రంపైనే రెండో సంతకం చేస్తానని ప్రకటించారు. బాపట్ల జిల్లా చీరాలలో బుధవారం పెద్దఎత్తున నిర్వహించిన ప్రజాగళం ఎన్నికల సభలో చంద్రబాబు మాట్లాడారు. చీరాల సముద్రం పొంగి జన సమూ హమై ప్రజాగళం సభకు పోటెత్తిన భావన కలుగుతోందని ప్రకటించారు. మే 13న వైసీపీపై తిరుగుబాటు చేస్తూ,చిత్తుగా ఓడించి ఆ పార్టీని బంగాళఖాతంలో కలిపేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

చీరాల-పేరాల ఉద్యమ కాలాన్ని గుర్తు చేస్తూ.. ఆనాడు బ్రిటీషర్లు విధించిన పన్నులను మించి సైకో పన్ను భారాన్ని ప్రజలపై మోపి జీవన ప్రమాణాలు దెబ్బతీశాడని దుయ్యబట్టారు. జగన్ ఏలుబడిలో ప్రజా కష్టాలు చూస్తే బాధేస్తోందన్నారు. విద్యుత్ ఛార్జీలను తెదేపా ఏనాడూ పెంచలేదని, జగన్ పాలనలో 9సార్లు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసరాల ధరలపై నియంత్రణ లేదని, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి ప్రజలను కష్టాలపాలు చేశాదన్నారు.అలాంటి పాలనను ప్రజలు కోరుకుంటారా?అని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేశారని వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇష్టానుసారం జే బ్రాండ్లు పెట్టి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని, 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తంచేశారు. దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.

## జగన్‌ది రివర్స్ పాలన

దుర్మార్గులను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత కూటమిదేనని చంద్రబాబు అన్నారు. పరిపాలన తెలిసినవాడు పద్ధతి ప్రకారం సంక్షేమానికి తోడు అభివృద్ధినీ ముందుకు తీసుకెళ్లాలి. కాని, జగన్‌కు పాలన చేతకాదు. రాష్ట్రంలో రివర్స్ టెండరింగ్‌కు శ్రీకారం చుట్టాడు. రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్రాన్ని ముంచేశాడు. ఆనాడు నేను సృష్టించిన సంపద, అభివృద్ధిని అడ్డుపెట్టుకుని ఇప్పటి వరకూ అప్పులతో కాలక్షేపం చేశాడు. ఇప్పుడు రాష్ట్రానికి అప్పుపుట్టే పరిస్థితి లేదు. అందుకే-సంక్షేమంపై జగన్ చేతులెత్తేశాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

## రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం తెలుగు జాతిది

రాజధాని పేరు చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితికి తెలుగు జాతిని నెట్టిన నేరం ముమ్మాటికీ జగన్‌దేనని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితిని మార్చుకోవాలంటూనే, అది కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధిని మేళవించి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించామన్నారు. రాజధాని అమరావతి పూర్తైవుంటే, రాష్ట్రానికి ఈదుస్థితి ఉండేది కాదన్నారు. కృష్ణాడెల్టాలో నీళ్లు రాకపోతే పోలవరం ఆలస్యమవుతుందని పట్టిసీమ ప్రాజెక్టును పూర్తిచేసి, ఆ నీళ్లు కృష్ణా డెల్టాకి ఇచ్చి ఒక నెలముందే ఖరీఫ్ వేసుకునే అవకాశం కల్పించిన విజన్ తనదని అన్నారు. పట్టిసీమను నేను నిర్మించానన్న ద్వేషంతో నీళ్లు ఉపయోగించుకోలేని దుర్మార్గుడు జగన్. తప్పులను సరిచేస్తానేకానీ,జగన్‌లా పగతో విధ్వంసాన్ని సృష్టించే వ్యక్తినికానని చంద్రబాబు అన్నారు.

## ఆడబిడ్డలకు పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ

మే 13 ఎప్పుడెప్పుడు వస్తుందా? కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలంతా చూస్తున్నారు. మొదటిసారిగా అగ్రవర్ణ పిల్లలకు 10శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేశాం. టీడీపీ ఆడబిడ్డలకు పుట్టిల్లు. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషిచేసిన తెలుగుదేశం పార్టీ, ఇప్పుడు 19ఏళ్లు పైబడిన ప్రతి ఆడబిడ్డ నెలకు రూ.1,500 ఇవ్వనున్నామన్నారు. ఏడాదికి రూ.18 వేలు, ఐదేళ్లల్లో రూ.90వేలు ఆడబిడ్డల ఖాతాలో వేస్తాం. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇస్తాం. ముగ్గురుంటే రూ.45వేలు, నలుగురుంటే రూ.60వేలు ఇస్తాం.దీపం పథకంకింద 3 గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిస్తామంటూ, ఆడబిడ్డలకు శక్తివంతమైన, గౌరవప్రదమైన స్థానం కల్పించే బాధ్యత తమదన్నారు.

## ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని, ఏటా 4 లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. స్కిల్ సెంటర్లు పెట్టి నైపుణ్య తర్ఫీదిస్తామని, చీరాలలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నమధ్యతరహా పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తామని, సామాజిక పింఛన్లు పెంచుతామన్నారు. బీసీలకు డిక్లరేషన్ తీసుకువచ్చాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. రూ.4వేల పింఛన్ ఏప్రిల్ నుంచే ఇస్తామన్నారు.దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తాం. పూర్తి కాళ్లు, చేతులులేని వాళ్లకు రూ.15 వేలు ఇస్తామన్నారు. కిడ్నీ, తలసేమియాతో బాధపడే వారికి రూ.10వేలు ఇస్తామని, చంద్రన్న బీమా ద్వారా సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని, కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చన్నారు. అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీచేస్తాం. మండల కేంద్రాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుచేసి బీపీ, షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## టీడీపీకి వెన్నుముక, కంచుకోట బీసీలు

బీసీ డిక్లరేషన్, జయహో బీసీ విధానంతో టీడీపీకి కంచుకోటగావున్న బీసీల్లో పెద్దఎత్తున మార్పులు తేబోతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. రూ.1.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడతామని, ఏటా రూ.30వేల కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చిస్తామన్నారు. రూ.5 వేల కోట్లు ఆదరణ కింద ఆధునిక పనిముట్లు,రూ.10వేల కోట్లతో ఉపాధి కల్పన, చేనేత కార్మికులకు పవర్‌లూం ఉంటే 500 యూనిట్ల ఉచిత కరెంట్, హ్యాండ్‌లూమ్ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ప్రతి చేనేత కుటుంబానికి రూ.24వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ పెడతామని, మత్స్యకారులకు వేటకు వెళ్లని సమయంలో రూ.20 వేలు ఏడాదిం ఇస్తామన్నారు. 217జీవోను రద్దు చేస్తామని, నాయి బ్రాహ్మణులకు దేవాలయాల్లో పనిచేస్తే రూ.20వేలు గౌరవ వేతనం ఇస్తామన్నారు. యాదవులకు అనేక పథకాలకు అందిస్తాం.పాడి రైతులకు దాణా, మందులు కొనుగోలు, గోకులాలు ఏర్పాటు చేస్తామన్నారు. అన్న క్యాంటీన్ పునరుద్ధరించి, మద్యాన్ని నియంత్రిస్తామన్నారు. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాతామని, ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్, ఉచిత ఇసుక విధానం తెస్తామని, రైతన్నకు అన్నదాత కింద రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## సంపద సృష్టించి పేదలకు పంచుతాం

చీరాల నియోజకవర్గంలో 2019లో టీడీపీపై అభిమానంతో ఏకపక్షంగా ఓట్లేసి గెలిపించారు. కానీ, అతను ఎక్కడున్నాడు? పనుల కోసం కక్కుర్తిపడే వాళు రాజకీయాలకు అవసరమా? గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, పరుచూరి సాంబశివరావులకు ఇబ్బందులు ఉండవా? వాళ్లు అడ్డదారులు తొక్కలేదు. కాని ఇక్కడ గెలిచి అడ్డదారులు తొక్కుతున్నారు. అటువంటి మోసం చేసే వ్యక్తులకు గుణపాఠం చెప్పాలి. నిక్కచ్చిగా నష్టాన్ని, కష్టాన్ని తట్టుకున్న వాళ్లనే ప్రోత్సహిస్తాం కాని వెళ్లిపోయిన వ్యక్తులు మళ్లీ పార్టీలోకి వస్తే చేర్చుకునేది లేదని చంద్రబాబు తెగేసి చెప్పార.

## చీరాలను అన్ని విధాలా తీర్చిదిద్దుతా

ప్రతి గ్రామానికి తాగు నీటి సమస్య పరిష్కరిస్తామని, కుళాయి ద్వారా సురక్షిత మంచి నీరు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. కోటవారి ఎత్తిపోతల పథకానికి కృష్ణ నీరు అందిస్తామని, వ్యాపారస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

వైకుంఠపురం రైల్వే బ్రిడ్జి, పేరాల రైల్వే బ్రిడ్జి నిర్మిస్తామని, చేనేతలను ప్రోత్సహిస్తామన్నారు. నియోజకవర్గాన్ని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



# వినాశకారి.. జగన్!



- అమరావతి విధ్వంసంతో ప్రజల కలలు చెరిపేశాడు
- ఓటడగడానికి వచ్చే వైసీపీని నిలదీయండి
- మైనారిటీల సంక్షేమాన్ని గాలికొదిలేసి, మాపై విమర్శలా?
- మలి సంతకం.. భూహక్కు చట్టం రద్దుపైనే
- ముస్లింలకు 50ఏళ్లకే సార్వత్రిక పింఛనులు
- మైనారిటీల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంటుంది
- గుంటూరు ప్రజాగళం సభలో చంద్రబాబు స్పష్టం
- రోడ్ షోలో పోటెత్తిన జన సందోహం

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు మిరపకాయ సత్తా మన రోడ్ షోలో కనిపిస్తోంది. మీ జోష్ చూస్తుంటే -ఐదేళ్ల పడిన బాధలు, ఇబ్బందులకు పరిష్కారం దొరికిందన్న ఆనందం మీలో కనిపిస్తోంది. చిన్నపిల్లలను భుజాలకెత్తుకున్న తండ్రుల కళ్లలో -పిల్లల బాధ్యత నాకు అప్పగించామన్న భావన కనిపిస్తోంది. ఆడబిడ్డలు మగవారికి ఏమాత్రం తీసిపోకుండా పోటీ పడి నడిచారు. ఇదంతా చూశాక.. మేడే శుభాకాంక్షలు చెబతూ మీకో మాట చెప్తున్నా. ఈ ఉత్సాహం మరో పది రోజుల్లో -వైసీపీకి డిపాజిట్లు లేకుండా చేస్తుందని గట్టిగా చెబుతున్నా అంటూ గుంటూరు రోడ్ షోలో చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం పోటెత్తిన జనంమధ్య నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తన సుదీర్ఘ ఉపన్యాసంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనా వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. అమరావతిని నాశనం చేసి ప్రజల ఆశలను తుంచేసిన సైకో జగన్‌రెడ్డి అని విరుచుకుపడ్డారు. రాజధాని అమరావతిలో గుంటూరు భాగమంటూ -అమరావతి కలలు నెరవేరివుంటే గుంటూరు ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్, సికింద్రబాద్‌కు తోడుగా సైబరాబాద్ నిర్మించినట్టే.. ఇక్కడా ఓ అద్భుత నగరం ఆవిష్కృతమై ఉండేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి మన కలలను తుంచేశాడని, రాజధానిని సర్వనాశనం చేసిన దుర్మార్గుడని దునుమాడారు. హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు కేవలం 163 కి.మీ మాత్రమేనని, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు 180 కి.మీ. ప్రణాళిక అని వివరించారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులవే రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేశామని, 29 వేల రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు భూములిచ్చారన్నారు. రూపాయి ఖర్చులేకుండా రాజధాని ప్రారంభించిన పార్టీ తెలుగుదేశమని అంటూ, ప్రణాళిక పూర్తైవుంటే నవ్యాంధ్ర ప్రగతి శిఖరసమానమయ్యేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఓటడగటానికి వచ్చిన వైకాపాను నిలదీయండి

2019లో మీ భూమి విలువ, ఇప్పుడు భూమి విలువ బేరీజువేయండి? మీ భూమి విలువ తగ్గిందా లేదా? ఇంటి బాడుగలకు నేడు డిమాండ్ ఉందా? మీ కొనుగోలు శక్తి పెరిగిందా? మీకు అమరావతి రాజధాని కావాలా వద్దా? అమరావతి రాజధాని కావాలంటే సైకోకు ఓటు వేయొద్దు. వైసీపీ కోసం ఓటడగటానికి వచ్చిన వాళ్లను ప్రశ్నించాలని అంటూ, అమరావతిని నాశనం చేసిన రోజే మీరు ప్రశ్నించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చంద్రబాబు అన్నారు.

## ఒక మసీదుకు సాయం చేయని వ్యక్తి జగన్

2019 కంటే ఈ ఐదేళ్లలో మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయా? రైతులకు గిట్టుబాటు ధర వచ్చిందా? ఆడబిడ్డలు నిత్యవసర వస్తువులు కొనే పరిస్థితిలో ఉన్నారా? ముస్లిం సోదరులకు దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా వచ్చిందా? మరి జగన్‌కు ఎందుకు ఓటు వేయాలని బాబు నిలదీశారు. బీజేపీతో 2014లోనే కలిశాం. కర్నూలులో ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టాను. కర్నూలు, కడపలో హజ్‌హౌస్‌లు కట్టాం. ముస్లిం సోదరులకు, మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మసీదులకు ఆర్థిక సాయం చేశాం. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను రక్షించడానికి సుప్రీంకోర్టులో న్యాయవాదులను పెట్టి వారికి కోసం పోరాడిన పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మసీదులు కూలిపోతాయని సైకో దుష్ప్రచారం చేస్తున్నాడు. ఏనాడైనా జరిగిందా అని అడుగుతున్నా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో ముస్లింలు ఎక్కువ మంది ఉన్నారు. గుంటూరు చుట్టుప్రక్కల ఎక్కువగా ఉన్నదీ ముస్లింలే. విశాఖకు రాజధాని తీసుకుపోతానని అంటున్నాడు. ఒక మసీదుకు సాయం చేయని వ్యక్తి జగన్. నేను మీటింగులు పెట్టి అడిగే వరకు మౌజంలకు, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇవ్వలేదు జగన్. అందుకే చాలా స్పష్టంగా హామీ ఇస్తున్నా. ముస్లింలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరస్తాన్‌లకు స్థలాలు కేటాయిస్తాం. హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తాం. నూర్‌బాషా కార్పొరేషన్ పెట్టి ఏడాదికి వంద కోట్లు ఆర్థిక సాయం చేస్తాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలిచ్చే బాధ్యత నాది. ఇమామ్, మౌజం 10, 5 వేలు గౌరవ వేతనం ఇస్తాం. అర్హత ఉన్న ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. మసీదుల నిర్వహణకు ప్రతీ నెల 5 వేలు ఇస్తాం. 4శాతం ముస్లిం రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నాది అని చంద్రబాబు ప్రకటించారు.

## జగన్ రెడ్డి ఒక విధ్వంసకారుడు

జగన్‌రెడ్డి ఒక విధ్వంసకారుడు. ఒక అహంకారి. దోపిడీదారుడు. రాష్ట్రంలోని సంపదను దోచేశాడు. జె.బ్రాండ్ల మద్యాన్ని తీసుకొచ్చి ప్రజారోగ్యం దెబ్బతీశాడు. మద్యం ఉత్పత్తి, పంపిణీ, అమ్మకాలు అన్నీ జగన్‌రెడ్డే. సైకో పంపే నాశిరకం మద్యం త్రాగి ఆడబిడ్డల తాలిబొట్లు తెగిపోతుంటే ఆయన్ను గొప్ప నాయకుడని పొగడాలా? అని చంద్రబాబు నిలదీశారు.

## లాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దుపై మలి సంతకం

జగన్ రెడ్డి ప్రమాదకరమైన లాండ్ గ్రాబింగ్ యాక్టు తెచ్చాడని, ఆ చట్టంతో మీ ఆస్తులు మీకు కాకుండా చేయగలడని చంద్రబాబు హెచ్చరించారు. ఏమాత్రం రక్షణ ఇవ్వకుండా ఆస్తులు దోచుకోవడానికి అవకాశమిస్తున్న చట్టాన్ని అధికారంలోకి రాగానే రద్దు చేస్తానని ప్రకటించారు. నిరుద్యోగ యువత కోసం డిఎస్సీపై తొలి సంతకం చేస్తానని, ప్రజల ఆస్తుల రక్షణం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపై మలి సంతకం చేస్తానని చంద్రబాబు ప్రకటించారు.

## మార్ఫింగులతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు

కంప్యూటర్‌లలో మనుషులనే మార్చేస్తున్నారు. నా పేరుతో తప్పుడు వార్తలు పెడుతున్నారు. నేను అనని వాటికి కూడా అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. నేను సంతకం పెట్టకపోయినా తప్పుడు సమాచారం రిలీజ్ చేస్తున్నారు. ఇలా మార్ఫింగులు చేసే వారు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ భూమి పత్రాలు మార్ఫింగ్ చేస్తే.. మీరెమవుతారు? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఒంటిమిట్టలో ఇలాంటి దురాగతమే జరిగిందని, చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం సహా ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బారావు కుమార్తెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకున్నామన్నారు. వైసీపీ కార్యకర్తలు రేపు ఇతరుల భూమి పత్రాలు మార్చరని గ్యారెంటీ ఏమిటి జగన్‌రెడ్డి? అని ముఖ్యమంత్రిని నిలదీశారు.

## గంజాయిమీద శ్రద్ధ అభివృద్ధిపై చూపాల్సింది!

గుంటూరులో వైకాపా ఎమ్మెల్యే ముస్తఫా గుట్కా వ్యాపారం చేస్తున్నాడు, అవునా కాదా? సిటీలో దొరికే గంజాయి సరఫరా ఎవరు చేస్తున్నారు? జగన్‌రెడ్డి అనుచరులే ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నారు. ఆ తెలివితేటలు అభివృద్ధిపై చూపితే బాగుండేది. ముస్లిం కాలేజీ వద్ద ఖాళీ స్థలాలు కబ్జా చేశాడు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేశారు. ఆటోనగర్‌లో కబ్జాలకు పాల్పడ్డారు. ఇన్నర్ రింగురోడ్డు వద్ద 32 ఎకరాలు కబ్జా చేశాడు. ఇంటి పనిమనిషి కొడుకు టీడీపీలో తిరిగాడని దొంగతనం కేసు పెట్టించి చిత్రహింసలకు గురిచేశాడు. ఈ దుశ్చర్యలకు తగిన మూల్యం చెల్లించే రోజు వస్తుంది. గుంటూరు డిప్యూటీ మేయర్ వైసీపీ పార్టీతో విసిగిపోయి తెలుగుదేశంలో చేరుతున్నారు. ఒక మహిళ, ఉత్సాహవంతురాలు ఆమెను తప్పకుండా ఆదరిస్తాం. మంచి అవకాశాలు కల్పిస్తాం అన్నారు. పరిస్థితిని అర్థం చేసుకుని ప్రజలు తిరగబడుతున్నారు. కూటమి అభ్యర్థులను ఆదరించి, వైసీపీని తరమికొడదాం. ఆ రోజు ఇంకెంతో దూరంలో లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



# జగన్ దుబారా అరికడితే

# దండిగా సంక్షేమం!

- పేదల అదనపు సంక్షేమానికి సరిపడా నిధులు సాధ్యమే
- కూటమి హామీల అమలుకు నిధుల కొరత ఉండదు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంపు, సంపద సృష్టితో అదనపు ఆదాయం
- కేంద్ర పథకాల సద్వినియోగంతో వేలాది కోట్ల ప్రయోజనం
- జగన్ బృందం దోపిడీ నివారణతో అదనపు నిధులు
- కూటమి మేనిఫెస్టో అమలుకు నిధుల లభ్యతపై ఆర్థిక నిపుణుల అభిప్రాయం

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా చేసిన దుబారా ఖర్చును అరికడితే పేదలకు కూటమి ఇచ్చిన అదనపు సంక్షేమ హామీలు అమలు చేయవచ్చున్నది ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు ఉండికూడా ఇటీవల విడుదలైన వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో తాను ఇక అదనపు సంక్షేమ భారాన్ని మోయలేనని జగన్‌రెడ్డి చేతులెత్తేసిన వైనాన్ని వారు తప్పుబడుతున్నారు.

మంగళవారం కూటమి మేనిఫెస్టో విడుదలైన నేపథ్యంలో.. కూటమి ప్రకటించిన పలు అదనపు సంక్షేమ హామీలు, అభివృద్ధి ప్రతిపాదనలకు అవసరమైన నిధుల సమీకరణ మార్గాలపై చైతన్యరథం పలువురు నిపుణుల అభిప్రాయాలు సేకరించింది.

రాష్ట్ర ప్రజల నేటి అవసరాలు, రేపటి ఆకాంక్షలను నెరవేర్చాలనే సంకల్పంతో సుదీర్ఘమైన కసరత్తు చేసిన తరువాత కూటమి ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించిందని, వాట్సాప్ ద్వారా లక్షా ముప్పై వేలమంది నుంచి సేకరించిన సూచనలు, అభిప్రాయాలు, యువగళం, జనవాణిల ద్వారా వివిధ వర్గాల ప్రజలనుంచి అందిన డిమాండ్లు, సూచనల ఆధారంగా కూటమి ప్రజా మేనిఫెస్టో తయారైందని తెదేపా నాయకులు వివరించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ, చేసిన ప్రతిపాదనలకు సంబంధించి లోతైన పరిశీలన జరిగిన తరువాతనే వాటిని మేనిఫెస్టోలో చేర్చడంజరిగిందని అంటున్నారు. ఈవిధంగా కూటమి మేనిఫెస్టోలోని ప్రతి సంక్షేమ హామీ అమలుకు సంబంధించి లెక్కలు వేయటం జరిగిందని స్పష్టం చేశారు. ఈకోణంలో.. కూటమి సంక్షేమ హామీల అమలుకు అవసరమైన నిధుల లభ్యత గురించి ఎటువంటి సందేహాలకూ తావులేదన్నది వారి నిశ్చితాభిప్రాయం.

కూటమి మేనిఫెస్టోలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ హామీలు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పలు ప్రతిపాదనలు చేసిన నేపథ్యంలో అందుకు అవసరమైన నిధుల సమీకరణ, మార్గాలను నిపుణులు వివరించారు.

ప్రభుత్వ దుబారా ఖర్చు నిర్మూలించటం, దోపిడీని అరికట్టటం, కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవటం, రాష్ట్ర స్థూల ఉత్పత్తిని పెంచటం, సంపద సృష్టి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని కల్పించటం ద్వారా అదనపు సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన నిధులు సేకరించుకోవచ్చని వారి అభిప్రాయం.

సంపద సృష్టి అనేది ఒక కళ. అది బాగా తెలిసిన నాయకుడు, గతంలో చేసి చూపిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆయన తిరిగి అధికారంలోకి వస్తే ఆర్థికవనరుల సమీకరణకు మంచి ఊతం లభిస్తుంది. తద్వారా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా చేపట్టవచ్చని ఆర్థిక నేతలు తెలిపారు. ఇటీవల వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేస్తూ చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసత్యాల కట్టుకథలను వారు తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచటంలోను, రెవెన్యూ లోటు నియంత్రించి రుణ భారాన్ని అదుపులో ఉంచటంలోను, పెట్టుబడులను ప్రోత్సహించటంలోను 2014-19కాలంలో చంద్రబాబు ప్రభుత్వ పనితీరు, గత ఐదేళ్ల జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరుకంటే ఎంతో మెరుగ్గా ఉందని వారు వివరించారు.

2014-15లో నవ్యాంధ్ర వార్షిక ఆదాయం రూ.65,595 కోట్లు ఉండగా, తెలంగాణ ప్రభుత్వ ఆదాయం రూ.51,042 కోట్లు ఉందని, వార్షిక ఆదాయంలో పైచేయిగా ఉన్న రాష్ట్ర వైఖరి కొనసాగి 2018-19 నాటికి రాష్ట్ర ఆదాయం దాదాపు రూ.50 వేల కోట్లు పెరిగి రూ.1,11,000 కోట్లకు చేరగా, తెలంగాణ ఆదాయం దాదాపు రూ.10 కోట్లకు తక్కువగా రూ.1,02,000 కోట్లుగా ఉన్నది. ఇందుకు భిన్నంగా జగన్ హయాంలో ఐదేళ్ల తరువాత రాష్ట్ర వార్షిక ఆదాయం కేవలం రూ.10 వేల కోట్లు మాత్రమే పెరిగి రూ.1,19,000 కోట్లకు చేరితే... తెలంగాణ ప్రభుత్వ ఆదాయం రూ.,25,000 కోట్లకు పెరిగింది. ఇది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమని, జగన్ హయాంలో అభివృద్ధి కనుమరుగవటం, ప్రభుత్వ అవినీతి, సహజ వనరుల దోపిడి ఇందుకు కారణాలన్నారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అద్దంపట్టే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) సగటు వార్షిక ఎదుగుదల చంద్రబాబు హయాంలో 13.50శాతం ఉండగా, అది జగన్ పాలనలో 9 శాతానికి పడిపోయిందని నిపుణులు చెప్పారు. సగటు వార్షిక రెవెన్యూ లోటు చంద్రబాబు ప్రభుత్వ కాలంలో రూ.13,664 కోట్లు ఉంటే.. అది జగన్ పాలనలో భారీగా పెరిగి రూ.35,000కోట్లకు ఎగబాకిందన్నారు. చంద్రబాబు పాలనలో గరిష్ట వార్షిక రెవెన్యూ లోటు రూ.33,445 కోట్లు ఉండగా, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దానిని రూ.77,000 కోట్లకు పెంచారన్నారు. రెవెన్యూలోను నియంత్రించి ఐదేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1,98,977కోట్లు మాత్రమే అప్పు (ఆర్బీఐ నుండి) అప్పుచేయగా, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రూ.3లక్షల కోట్లకు పైగా అప్పులుచేసి ఆర్థిక నిర్వహణలో తన ప్రభుత్వ వైఫల్యాలను వెల్లడిం చుకున్నాడని తెలిపారు. చంద్రబాబు హయాంలో భారీగా వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో దేశంలో 4వ స్థానంలో రాష్ట్రం ఉండగా.. జగన్‌రెడ్డి నిర్వాకంతో రాష్ట్రం 17వ స్థానానికి దిగజారిందని కుటుంబరావు తెలిపారు.

## నిధుల సమీకరణ మార్గాలు

### ప్రభుత్వ దుబారా ఖర్చు తగ్గించటం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాఠశాల భవనాలకు భారీ ప్రజాధనం దుర్వినియోగంతో పార్టీ రంగులు వేయించటం, తిరిగి వాటిని తొలగించటం, భారీ సంఖ్యలో పనీ పాటా లేని సలహాదారుల నియామకం, వారిపై భారీగా ఖర్చులు చేయటం, మూడు నాలుగు కిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్‌లో తిరగటంవంటి పలు దుబారా ఖర్చులు చేశారని, కేవలం ఇటువంటి దుబారాను అరికట్టడం ద్వారా ఏడాదికి దాదాపు రూ.24 వేల కోట్ల ప్రభుత్వ నిధులు మిగులుతాయని, వీటిని వినియోగించుకొని కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన అదనపు సంక్షేమ హామీలను అమలుపరచవచ్చని నిపుణులు వివరించారు.

### దోపిడీని అరికట్టడం

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ రంగాలలో జగన్ బృందం భారీ దోపిడి చేసిందని, దీని కారణంగా ప్రభుత్వానికి చేకూరవలసిన ఆదాయం రాలేదని, ఈ దోపిడిని అరికడితే ప్రభుత్వ ఆదాయం పెరిగి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు వనరులు తగు మేరకు చేకూరతాయని నిపుణుల అభిప్రాయం.ం

### కేంద్ర పథకాల సద్వినియోగం

జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పలు కేంద్ర పథకాల అమలుకు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన మ్యాచింగ్ నిధులు ఇవ్వక పోవటంతో రూ.40 వేల కోట్లకు పైగా కేంద్ర నిధులను రాష్ట్రం కోల్పోయిందని.. ఇందుకు భిన్నంగా వ్యవహరించి కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో కేంద్ర నిధుల ద్వారా వివిధ పథకాలను అమలు చేసి సంక్షేమ పథకాలకు ఊతమియ్యవచ్చు.

### సంపద సృష్టి ద్వారా అదనపు ఆదాయం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా ఫ్యాక్టరీని తీసుకు రావడం ద్వారా సంవత్సరానికి వేలాది కోట్ల జీఎస్టీ ఆదాయం వస్తోందని, రూ.1600 కోట్ల ఖర్చుతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించటంతో డెల్టా ప్రాంతంలో సంవత్సరానికి రూ.20,000 కోట్ల అదనపు వ్యవసాయ ఉత్పత్తి జరిగిందని..ఇలా సంపద సృష్టి ద్వారా ఆదాయం పెంచుకోవటానికి ఇవి ఉదాహరణలని వారు తెలిపారు.

### రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంపు

గత ఐదేళ్ల జగన్ పాలనలో పలు ఆర్థిక రంగాలు విధ్వంసానికి గురై ఆర్థికాభివృద్ధికి గండిపడిందని, అట్టి రంగాల పునర్నిర్మాణం ద్వారా ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుతుందని కుటుంబరావు తెలిపారు.

ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తే పన్నులు, ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయ చేకూరుతుందని, చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి అయితే ఆర్థిక ప్రగతి బాగా పుంజుకుంటుందని అన్నారు. 2014-19 కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల సగటున సంవత్సరానికి 13.50 శాతం ఉందని.. దీన్ని 15 శాతానికి పెంచగలిగితే ప్రభుత్వ ఆదాయం వివిధ మార్గాల్లో పెరిగి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమైన అదనపు నిధులు లభిస్తాయి. కూటమి హామీలతో బెంబేలెత్తిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వాటి అమలుపై కేవలం రాజకీయ కారణాలతో విమర్శలు చేస్తున్నారని నిపుణుల అభిప్రాయం.

# యువతలో లోకేష్‌కు సినిమా యాక్టర్లకు మించిన క్రేజ్

## నెల్లూరు విఆర్ సి మైదానంలో 2వేల మందికి పైగా సెల్ఫీలు

నెల్లూరు, చైతన్యరథం: యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత నారా లోకేష్‌పై యువతీయువకుల్లో సినిమా యాక్టర్లను మించిన క్రేజ్ కన్పిస్తోంది. తాజాగా యువగళం సభ సందర్భంగా నెల్లూరు విఆర్ సి గ్రౌండ్‌లో 2వేలమంది యువతీయువకులు మెగా సెల్ఫీలో పాల్గొన్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారందరినీ ఏ మాత్రం నిరాశ పర్చకుండా సభ పూర్తయిన తర్వాత దాదాపు 2గంటలపాటు యువకులతో కలిసి ఓపిగ్గా ఫోటోలు దిగారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రతిరోజు 1500 నుంచి 2వేలమంది యువత లోకేష్ బస చేసిన క్యాంప్ సైట్‌ల వద్ద సెల్ఫీ దిగేవారు. 226రోజుల యువగళం పాదయాత్రలో లక్షలాది మంది యువతీయువకులు ఆయనతో ఫోటోలు దిగారు. గతంలో నెల్లూరులో యువగళం పాదయాత్ర సందర్భంగా 2,500 మంది యువనేతతో సెల్ఫీ దిగారు. రాష్ట్రంలో ఏ రాజకీయ నాయకుడికి లేని క్రేజ్ ను యువనేత సొంతం చేసుకున్నారు.





చైతన్యరథం

# వైసీపీని భూస్థాపితం చేస్తాం



- జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే
- విజనరీ, ప్రిజనరీకి మధ్య తేడాను గుర్తించాలి
- వందరోజుల్లో యువత కోసం స్కిల్ డెవలప్ మెంట్ మళ్లీ తెస్తాం
- టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి
- నెల్లూరు యువగళం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్

నెల్లూరు, చైతన్యరథం: ఓట్లు చీలికతో ఎపి నష్టపోకూడదన్నదే మా లక్ష్యమని, చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టినపుడు పవనన్న రాజమండ్రి వచ్చి కలిసి పోరాడదామని చెప్పారని, అభివృద్ధిని గాడిలో పెట్టడమే తమ లక్ష్యమని, సైకో సిఎంను తరిమికొట్టి వైసీపీని భూస్థాపితం చేసేందుకే పొత్తు పెట్టుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు విఆర్‌సి మైదానం లో నిర్వహించిన యువగళం సభలో యువనేత మాట్లా డారు. కార్యక్రమానికి హాట్ నెట్ సోషల్ మీడియా ఫౌండర్, విశాఖ, హైదరాబాద్ లో 50కిపైగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఫోర్బ్స్ 30లో స్థానం సంపాదించిన మోటివేషన్ స్పీకర్ ఫ్రెడ్రిక్ దేవరంపాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జగన్ కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు భారతిసిమెంట్, సాక్షిసిమెంట్ అలాగే స్థాపించారు. సిఎం అయ్యాక మద్యం, ఇసుక గ్రావెల్ ద్వారా యథేచ్ఛగా దోచుకున్నారు. ఆయనకు స్టార్టప్ అంటే అర్థం తెలియదు. ఆయనకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంటే తెలియదు. దానివల్ల చాలా నష్టపోయాం. నెట్ ఫ్లిక్స్ లో కొత్త షో వచ్చింది, దానిపేరు బ్యాండేజి బబ్లూ, యాక్టర్ జగన్, డైరక్టర్ భారతి, ప్రొడ్యూసర్ ఐప్యాక్, ఇప్పటికే ఆ నాటకానికి భాస్కర్ అవార్డు వచ్చింది, గులకరాయి స్పెషల్ ఎఫెక్ట్ చూశాం. ప్రిజనరీ, విజనరీ మధ్య తేడా ను రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. చంద్రబాబు విజనరీ. ఏపీ విభజన ఎలా జరిగిందో మీకుతెలుసు. 2014లో కట్టుబట్టలతో బయటకు వచ్చిన పరిస్థితుల్లో సచివాలయం, అసెంబ్లీ హైదరాబాద్ లో ఉండగా, చంద్రబాబు అమరావతి రాజధాని బిల్లు పెట్టారు. ఆ తర్వాత కియా, అపోలో, షామీ ఫోన్లు, టిసిఎల్, మెట్రో బోగీలు తయారుచేసే పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. 16లక్షలకోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 5ఏళ్లలో 40వేల పరిశ్రమలు, 6లక్షల ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో గౌతం రెడ్డి స్వయంగా చెప్పారు.

## జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ... అన్నింటా విధ్వంసమే

జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ. ఆయన హయాంలో గంజాయి, బూమ్ బూమ్, త్రీ క్యాపిటల్, 9 హార్స్, కోడికత్తి, స్పెషల్ గులకరాయి మేడిన్ ఆంధ్రగా మార్చారు. అడుగడుగునా కంపెనీలను ఇబ్బంది పెట్టారు. సోలార్ ఎనర్జీ పిపిఎ లు రద్దుచేశారు. అమర్ రాజాను పక్కరాష్ట్రానికి పంపేశారు. లులూను విశాఖకు తెస్తే తెలంగాణాకు పంపారు. రిలయన్స్ , హెచ్‌ఎస్ బిసిని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. రాజకీయ లబ్ధికోసం వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. వాలంటీర్లను రాజకీయాలకు వాడటంతో పక్కనబెట్టారు. ప్రభుత్వ సిబ్బందితో ఇవ్వాలని మేం చెప్పాం. వారు నియమించిన సిఎస్ ఉండటం వల్లే సకాలంలో రాలేదు. నెలలో ప్రజాప్రభుత్వం వచ్చాక వాలంటీర్లతో ఇకవద్దకే పెన్షన్ ఇస్తాం. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పీజీ ఫీ రీఎంబర్స్ మెంట్, విదేశీ విద్య రద్దుచేసింది, మేం రాగానే అవి రెండు మళ్లీ పునరుద్ధరిస్తాం. మెడికల్ కాలేజిలో మెడికల్ సీట్లు అమ్మకానికి పెట్టింది. మేం వచ్చాక వైద్యకళాశాలల్లో ఫ్రీ సీట్లు పెంచుతాం.

## వాలంటీర్ ఉద్యోగం కావాలా? ఐటి ఉద్యోగం కావాలా?

రాష్ట్రంలో యువత ఆలోచించాలి. 5వేలు ఇచ్చే వాలంటీర్ కావాలా? 50వేలు వచ్చే ఐటి ఉద్యోగం కావాలా? అనంతపురంలో పాదయాత్ర చేసేటపుడు ఒక చెల్లి కలిసింది. కియాలో ఉద్యోగం చేస్తూ నెలకు 30వేలు సంపాదిస్తున్నానని చెప్పింది. గతంలో హౌస్ వైఫ్ ని, ఇప్పుడు ఇల్లు నేనే నడుపుతున్నానని చెప్పింది. ఇప్పుడు ఆమె ఏటా 3.5లక్షల జీతం అందుకుంటోంది. ప్రజాప్రభుత్వం వచ్చాక యువత అధునాతన ప్రాజెక్టులతో వస్తే ప్రభుత్వరంగంలో వారి టెక్నాలజీ ఉపయోగించుకుంటాం. నేను స్టాన్ పోర్డ్ లో క్రమశిక్షణ నేర్చుకున్నా. ఎగ్జామ్స్ కు ఇన్విజిలేటర్లు ఉండరు. తప్పుచేయకూడదు, తప్పును క్షమించరాదు. 80మందిలో ఒక్కరు కూడా ఎగ్జామ్స్ సమయంలో అటూఇటూ చూసేవారు కాదు. జీవితంలో పట్టుదల, క్రమశిక్షణ అవసరం, అప్పుడే అనుకున్నది సాధిస్తాం.

## జోడెడ్ల బండిలా అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగాలి

అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగాలి. సిఎం ప్రతిసారీ బటన్ నొక్కినా అంటున్నారు. బటన్ నొక్కేందుకు అప్పులు చేశారు. కరెంటు చార్జీలు 9సార్లు, ఆర్టీసి చార్జీలు 3సార్లు, ఇంటిపన్ను, చెత్తపన్ను, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచారు. బటన్ నొక్కడమే సిఎం బాధ్యత కాదు. ముఖ్యమంత్రికి విజన్ ఉండాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. సమాంతరంగా సంక్షేమం కూడా చేయాలి. అప్పులు చేసి సంక్షేమం చేస్తే శ్రీలంక మాదిరి అవుతుంది. 12లక్షల కోట్లు అప్పుచేశారు. ఆ అప్పు కట్టాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలదే. మా మొదటి హామీ 20లక్షల ఉద్యోగాలు. 8లక్షల ఉద్యోగాలతో రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుంది. సంపద సృష్టి ద్వారా వచ్చే ఆదాయాన్ని నిరుపేదలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఖర్చుపెడతాం. కియాతో అనంతపురంలో తలసరి ఆదాయం 30వేలు పెరిగింది.

## చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారు

2019కి ముందు నాపై ఒక్క కేసు లేదు. ఏనాడు పోలీసు స్టేషన్ కు వెళ్లలేదు. ప్రపంచబ్యాంకులో పనిచేశాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆరేడు సార్లు స్టేషన్ కువెళ్లివచ్చా. టీడీపీ,జనసేనతో పాటు ప్రజలను కూడా తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారు. అందుకే పాదయాత్రలో దొంగకేసులు ఎత్తివేస్తానని శిలాఫలకం వేశాను. జగన్ ప్రభుత్వంలో ఎపి ప్రజలంతా బాధితులయ్యారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు కూడా బయటకు రాలేని పరిస్థితి. ఫీ రీఎంబర్స్ మెంట్ అడిగితే విద్యార్థులపై కేసులు పెట్టారు. ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రైవేటీకరణపై ఆందోళనచేస్తే కళాశాల ల్లోకి పోలీసులను పంపారు. అందుకే చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను అని చెప్పాం. రాజ్యాంగ బాధ్యతను విస్మరించి చట్టాన్ని ఏలినవారికి చుట్టంగా మారిస్తే రాజ్యాంగం ఎందుకు? అధికారం లోకి వచ్చాక చట్టాలను ఉల్లంఘించి ప్రజలు, కార్యకర్త లను ఇబ్బందిపెట్టిన వారిని జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి జైలుకు పంపుతాం. పవన్ వాలంటీర్ల గురించి మాట్లాడితే క్రిమినల్ కేసు పెట్టారు. చంద్రబాబును 53రోజులుకు పంపారు, నారాయణను వేధించారు. వీటన్నిటికీ మేం వచ్చాక ఫుల్ స్టాప్ పెడతాం.

## మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం

చంద్రబాబు సింహం లాంటి వారు. ఎక్కడ ఉన్నా సింహం సింహమే. స్కిల్ డెవలప్ మెంట్ ఆయన గట్టిగా నమ్మారు. సీమెన్స్ తో ఒప్పందం చేసుకున్నాం. ఐటితోపాటు బ్లూకాలర్ స్కిల్స్ కూడా నేర్పించాం. ఆర్ ఎఫ్ పిలో స్పష్టంగా చెప్పాం. అందువల్లే తప్పుడు ఆరోపణలతో సిఐడి కోర్టులో చార్జిషీటువేసినా తీసుకోలేదు. మొదటి వందరోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్ తెస్తాం. మా వద్ద ఉన్న అద్భుత దీపం పేరు సిబిఎన్. రాష్ట్ర ప్రజలకు కష్టాల్లోనే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2014లో సిఎం అయ్యాక సంక్షేమం, అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్లారు. 200 పెన్షన్ 2వేలుచేశారు, పరిశ్రమలు తెచ్చారు. ఆదాయం పెంచి అభివృద్ధి చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక అదే ఒరవడిని ముందుకు తీసుకెళ్తాం. గతంలో మాదిరిగా ఐటి పరిశ్రమలు ఏపీకి తెస్తాం. విశాఖలో ఐటికి ఎకో సిస్టమ్ ఉంది. గతంలో అక్కడ అనేక పరిశ్రమలు తెచ్చాం. కృష్ణాకు హెచ్ సిఎల్, చిత్తూరుకు జోహో వంటివి తెచ్చాం. నెల్లూరుకు ఐటితోపాటు మ్యానుఫ్యాక్చరింగ్ తెచ్చే బాధ్యత నాది. కర్నూలులో ఎయిర్ పోర్టు కట్టింది చంద్రబాబు, విజయవాడ విమానాశ్రయాన్ని విస్తరించింది చంద్రబాబు. విజయవాడ ఎయిర్ పోర్టు అభివృద్ధికి గత ప్రభుత్వం భూసేకరణ చేస్తే ఈ ప్రభుత్వం ఆపేసింది. భోగాపురం ఎయిర్ పోర్టుకు భూసేకరణ చేసి జిఎంఆర్ కు ఇచ్చింది కూడా చంద్రబాబే. నెల్లూరుకు ఇంకా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. మొదటి మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం.

## నెల్లూరులో వార్ వన్ సైడ్ ఖాయం

నెల్లూరును నారాయణ ఎలా అభివృద్ధి చేశారో చూశాం. 4,500 కోట్లతో అభివృద్ధి చేశారు. భూగర్భ డ్రైనేజి, పేదలకు 4వేల ఇళ్లు నిర్మించారు. 43వేల ఇళ్లకు శంకుస్థాపన చేశారు. భూగర్భ డ్రైనేజి పెండింగ్ పనులు పూర్తిచేయలేని దద్దమ్మ సర్కారు జగన్ ప్రభుత్వం. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టీడీపీకి 10కి 10 టిడిపికి ఇవ్వండి... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం. నెల్లూరుకు పెట్టుబడులు తెస్తాం, ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఇక్కడి ప్రభంజనం చూస్తుంటే టీడీపీ విజయ ఢంకా మోగించి నెల్లూరులో వార్ వన్ సైడ్ ఖాయం. నెల్లూరులో 10కి 10 అసెంబ్లీ స్థానాలు వైసీపీ ఇస్తే అయిదేళ్లలో ఒక్కరికి ఉద్యోగం కల్పించారా? డిఆర్ డిఓ 3వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైతే సిఎం వైఖరి వల్ల పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా నెల్లూరుకు సెంబ్ కార్ప్ వంటి పరిశ్రమలు తెచ్చాం. కేవలం రాజధాని తరలిస్తే అభివృద్ధి వికేంద్రీకరణ జరగదు. మెగా డిఎస్సీ అన్నారు, 2.30లక్షల ఉద్యోగాలు, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ అన్నారు. ఒక్క అవకాశం మాయలో పడి రాష్ట్రం సర్వనాశనమైంది. మా మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే... అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగాలువచ్చే వరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

## టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే నెల్లూరులో ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి

సింహపురి యూత్ పవర్ అదిరిపోయింది. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా నెల్లూరు వాళ్లే ఉంటారు. బిజినెస్ లు పెట్టి అభివృద్ధి చేయాలన్నది నెల్లూరు డిఎన్ ఎలోనే ఉంది. నారాయణ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. నా ఉన్నతికి నారాయణే కారణం. నెల్లూరును ఎలా అభివృద్ధి చేశారో మీకు తెలుసు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించండి. నెల్లూరు, మంగళగిరి పోటీపడి అభివృద్ధి చేస్తాం. వేమిరెడ్డి వైసిపిలో ఉన్నపుడు కూడా ఆయన సేవా కార్యక్రమాలు చూశాను. ఆయన ద్వారా ప్రేరణ పొందాను. స్వంత నిధులతో గ్రామాల్లో తాగునీటి పథకాలు అభివృద్ధి చేశారు. ఈ ప్రభుత్వ విధానం నచ్చక రాజీనామా చేసి వచ్చి, టీడీపీ తరపున లోక్ సభ ఎంపిగా పోటీచేస్తున్నారు. భారీ మెజారిటీతో ఆయనను లోక్ సభకు పంపండి. హైదరాబాద్, సికింద్రాబాద్ మాదిరిగా నెల్లూరు సిటీ, రూరల్ అభివృద్ధి చేస్తాం. రొట్టెల పండుగ జరిగితే నారాయణ చంద్రబాబుతో పోరాడి నిధులు తెచ్చేవారు. చిన్నపనులకు నిధులు తేలేకపోతున్నానని కోటంరెడ్డి టీడీపీలో చేరారు. ఈ ముగ్గురిని గెలిపిస్తే డబుల్ ఇంజన్ కాదు, త్రిబుల్ ఇంజన్ లా నెల్లూరును అభివృద్ధి చేస్తారు. కేంద్ర సంస్థలు తీసుకురావాలంటే ఎంపిపైనే బాధ్యత ఉంటుంది. ఆయన పోరాడి కేంద్ర సంస్థలు తెస్తారు, వేమిరెడ్డికి అద్భుతమైన నెట్ వర్క్ ఉంది. పెట్టుబడులు తెచ్చే బాధ్యత తీసుకుంటారు. వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయసాయి నిలబడుతున్నారు. జగన్ అన్ని కుంభకోణాల్లో ఆయన ఎ2గా ఉన్నారు. విశాఖను సర్వనాశనం చేసిన వ్యక్తి, గీతం విద్యాసంస్థలను నాశనం చేయాలని కంకణం కట్టుకున్న వ్యక్తి, రుషికొండకు గుండుకొట్టిన వ్యక్తి విజయసాయి రెడ్డి. విశాఖలో ఖాళీ భూములు కబ్జాచేసిన వ్యక్తి నెల్లూరులో నిలబడుతున్నారు. ఆయనకు అవకాశమిస్తే ఇంటిపై కప్పు కూడా ఎత్తుకెళ్తారు. మీ ఇళ్లు కొట్టేయాలని ఆలోచిస్తున్నారు. జోనల్ కోఆర్డినేటర్ గా విశాఖకు ఒక్క పరిశ్రమనైనా, ఒక్క ఉద్యోగం తెచ్చారా? విశాఖను గంజాయికి అడ్డగా మార్చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోండి అని నారా లోకేష్ పేర్కొన్నారు.



చైతన్యరథం

## నెల్లూరుకు తయారీ రంగ పరిశ్రమలు తెస్తాం...

# ఉపాధిని కల్పిస్తాం

- మూడేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తాం
- నెల్లూరు యువతతో లోకేష్ ముఖాముఖీ

అమరావతి, చైతన్యరథం:నెల్లూరు జిల్లాకు తయారీ రంగ పరిశ్రమలు తీసుకువస్తామని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీనిచ్చారు. తాము అధికారంలోకి రాగానే నెల్లూరు నగరానికి మూడేళ్లలో ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీనిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా లోకేష్ బుధవారం నాడు నెల్లూరు నగరంలోని వీఆర్‌సి గ్రౌండ్‌లో యువతతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత సంధించిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. ఈ కార్యక్రమానికి హాట్ నెట్ సోషల్ మీడియా ఫౌండర్, విశాఖ, హైదరాబాద్‌లో 50కిపైగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఫోర్బ్స్ 30లో స్థానం సంపాదించిన మోటివేషన్ స్పీకర్ ఫ్రెడ్రిక్ దేవరంపాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.




*యాంకర్ ఫ్రెడ్రిక్:* స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీయే చేసిన అతికొద్ది మంది వ్యక్తుల్లో లోకేష్ గారు ఒకరు. అదొక డ్రీమ్. స్టూడెంట్‌గా అక్కడ ఏం నేర్చుకున్నారు? ఇక్కడ ఎలా ఇంప్లిమెంట్ చేస్తున్నారు, స్టూడెంట్‌గా చాలా సరదాలు ఉంటాయి. మీకు సరదాలు ఏమీ లేవా?

*నారా లోకేష్:* కాలేజీలో చేసేవన్నీ చేశాం. స్టాన్ ఫోర్డ్‌లో చాలా క్రమశిక్షణ ఉంటుంది. ఎంబీయే చేసేప్పుడు పరీక్షలకు ఇన్విజిలేటర్లు ఉండరు. మనం తప్పు చేయకూడదు. ఎవరైనా తప్పు చేస్తే చెప్పాలి. పరీక్షల్లో కాపీ కొట్టడాలు ఉండవు. ఒకే రూమ్‌లో 80 మంది పరీక్షలు రాసేవారు. ఒక్కరు కూడా అటూఇటూ చూసేవారు కాదు. అదీ క్రమశిక్షణ. జీవితంలో రాణించాలంటే పట్టుదల, క్రమశిక్షణ అవసరం అని అప్పుడే తెలుసుకున్నా.

*యాంకర్ ఫ్రెడ్రిక్:* ఉచిత పథకాల వల్ల శ్రీలంక అవుతుందని చెప్పారు. ఇప్పుడు మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చారు. దీనిని ఎలా చూస్తారు?

*నారా లోకేష్:* మన మేనిఫెస్టోలో మొదటి హామీ 20లక్షల ఉద్యోగాల కల్పన. దీనివల్ల ఎకానమీ రెండింతలు పెరుగుతుంది. రాష్ట్రానికి ఆదాయం పెరిగితే వనరులు పెరుగుతాయి. కియా ఫ్యాక్టరీ వల్ల అనంత ప్రజల తలసరి ఆదాయం రూ.30వేలకు పెరిగింది. కియా రావడం వల్ల యాక్సిలరీ యూనిట్‌లో పనిచేస్తున్నానని, దానివల్ల రూ.30వేల జీతం వస్తోందని ఓ సోదరి నా వద్దకు వచ్చి చెప్పారు. ఆ కుటుంబాన్ని ఆ సోదరే నడిపిస్తోంది. తనకు వచ్చే జీతం ఖర్చుచేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. ఆ ఆదాయంతో సంక్షేమం చేస్తాం. అభివృద్ధి చేసి సంక్షేమం అందిస్తాం. అప్పులతో సంక్షేమం కాదు. జగన్‌రెడ్డి విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. చివరకు క్వార్టర్ బాటిల్ ధరలు కూడా పెంచారు. సీఎంకు విజన్ ఉండాలి. అప్పులతో సంక్షేమం చేస్తే శ్రీలంక పరిస్థితి మనకు వస్తుంది. మనపై 12 లక్షల కోట్ల అప్పు ఉంది. భూమిపై ఏ ముఖ్యమంత్రీ శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వారిపై అప్పుల భారం పడకుండా చూడాలి.

*యువకుడు:* స్టార్టప్ పరంగా మన రాష్ట్రం అట్టడుగున ఉంది. మీ ప్రభుత్వంలో స్టార్టప్‌ల కోసం ఏం చేస్తారు?

*నారా లోకేష్:* టీడీపీ సహకారంతో నెలకొల్పిన స్టార్టప్‌ల వల్ల ఫ్రెడ్రిక్ చాలాబాగా సెటిల్ అయ్యారు. మార్కెట్ లింకేజీ, మెంటర్ షిప్ అందిస్తాం. జగన్ రెడ్డికి దోచుకో, దాచుకో మాత్రమే తెలుసు. జగన్ రెడ్డికి అంత్రోపెన్యూర్ అంటే అర్థం కాలేదు. దీంతో ఆయనను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోయారు. సీఎం అవగాహనలేమితో మనం చాలా నష్టపోయాం. మనం స్టార్టప్‌ల అభివృద్ధికి అనేక విధాలుగా తోడ్పాటు అందించాం.యువత స్టార్టప్‌ల వల్ల అభివృద్ధి చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కుంటాం. వచ్చే ప్రభుత్వంలో స్టార్టప్‌ల కోసం సహకారం అందిస్తాం.

*యువతి:* పెన్షన్ ఇంటికి రాకపోవడానికి కారణం మీరే అని వైసీపీ అంటోంది. అధికారంలో ఉండి కూడా వైసీపీకి చేతగావడంలేదని మీరంటున్నారు.ఏది నిజం?

*నారా లోకేష్:* నిజం గడపదాటే లోపు అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. వాలంటీర్లను ప్రభుత్వ బాధ్యతల నుంచి ఈసీ దూరం పెట్టింది. అందుకే పెన్షన్ ఇంటికి అందించలేక పోతున్నారు. వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ అందించాలని మేం డిమాండ్ చేశాం. అయినా సీఎస్ పట్టించుకోలేదు. నెలరోజులు ఓపికపట్టండి. మీ ఇంటికే పెన్షన్, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం.

*యువకుడు:* బాబు గారి అంతటి సౌమ్యుడిని కాదు.. నేను మూర్ఖుడిని అని అంటున్నారు. దీనికేం సమాధానం చెబుతారు.

*నారా లోకేష్:* అలా ఎందుకు చెప్పానో మీరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. 2019 ఎన్నికల ముందు నాపై ఒక్క కేసు లేదు. తర్వాత 23 కేసులు పెట్టారు. హత్యాయత్నం కేసు, ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. జగన్ రెడ్డిని ప్రశ్నించిన వారిపై అనేక కేసులు పెట్టి వేధించారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగ కేసులు ఎత్తేస్తాం. జగన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ బాధితులయ్యారు. సమాజంలో భయం ఏర్పడింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టనని అందుకే చెప్పా. రాజ్యాంగం కొంతమందికి చట్టాలు అమలుచేసే బాధ్యత అప్పగిస్తే.. చట్టాన్ని చుట్టంగా మార్చారు. పవనన్న వాలంటీర్ల గురించి మాట్లాడితే క్రిమినల్ కేసు పెట్టారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైలులో నిర్బంధించారు. పి.నారాయణను ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు.

*యువకుడు:* నెల్లూరులో ఉన్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఎంతోమంది లబ్ధి పొందారు. స్కిల్ కేసులో చంద్రబాబు గారిపై కేసు పెట్టారు. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత నైపుణ్య కేంద్రాలను మళ్లీ ఏర్పాటు చేస్తారా?

*నారా లోకేష్:* చంద్రబాబు గారు ఎక్కడున్నా సింహం సింహమే. చంద్రబాబు గారు ఇప్పటికీ పుస్తకాలు చదువుతారు. ఎప్పటికప్పుడు అన్నీ నేర్చుకుంటారు. యువతకు మంచి ఉద్యోగాలు, నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగింది. చంద్రబాబు ఏనాడూ తప్పుచేయలేదు. మన ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నైపుణ్య శిక్షణ కేంద్రాలను ముందుకు తీసుకెళ్తాం.

*రాము:* నెల్లూరుకు సాఫ్ట్ వేర్ పరిశ్రమలు తీసుకువస్తారా?

*నారా లోకేష్:* విశాఖలో సాఫ్ట్ వేర్ రంగానికి కావాల్సిన ఎకో సిస్టమ్ ఉంది. నేను మంత్రిగా ఉన్నప్పుడు అనేక ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చా. ఇతర జిల్లాల్లో కూడా అనేక పరిశ్రమలు తీసుకువచ్చా. కృష్ణా జిల్లాకు హెచ్ సీఎల్ వచ్చింది. నెల్లూరుకు మాన్యుఫాక్చరింగ్ జాబ్ లు కూడా తీసుకువచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

*యువతి:* ప్రభుత్వ మెడికల్ సీట్లు పెంచాలి. పీజీ స్కాలర్ షిప్స్ అందించాలి.

*నారా లోకేష్:* జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీ విద్య పథకాలను రద్దు చేశారు. వాటిని మళ్లీ అమలుచేస్తాం.ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లను అమ్ముకుంటున్నారు. మేం వచ్చిన తర్వాత ఫ్రీ సీట్లు చేస్తాం. మొదటి వందరోజుల్లో చేస్తాం.

*షేక్ సాదిక్:* మన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నెల్లూరుకు ఎయిర్ పోర్ట్ వస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ వచ్చిన తర్వాత పట్టించుకోలేదు. రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తారు

*నారా లోకేష్:* కర్నూలులో ఎయిర్ పోర్ట్ కట్టింది, విజయవాడ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబు. కొత్త టెర్మినల్ కోసం భూసేకరణ చేశాం. తర్వాత జగన్ రెడ్డి నిలిపివేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం చంద్రబాబు కృషి చేశారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పట్టించుకోలేదు. నెల్లూరులో వచ్చే మూడేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తి చేసి విమానాలు ఎగిరేలా చేస్తాం.

*యువకుడు:* పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు చేయాలి.

*నారా లోకేష్:* ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఫీజు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మేం వచ్చిన తర్వాత పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు చేస్తాం.

*వెంకటేష్:* 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చినప్పుడు మన నెల్లూరు నగరంలో నారాయణ ఉన్నప్పుడు డ్రైయిన్లు, పార్కులు, టిడ్కో ఇళ్లు అభివృద్ధి చేశారు. 2019లో వైకాపా వచ్చిన తర్వాత ఏమీ చేయలేదు. పైకి మాత్రం అన్నీ చేశామని చెబుతున్నారు. మీరు ఇంత చేసి కూడా ఎందుకు చెప్పుకోలేకపోతున్నారు. లోపం ఎక్కడుంది?

*నారా లోకేష్:* నెల్లూరు ప్రజలు బాగా బుల్లెట్ దింపారు. అందుకే బెట్టింగ్ స్టార్ నర్సరావుపేటలో పడ్డారు. ఒకరింటి చెత్త తీసుకుని మరో ఇంట్లో వేస్తే బంగారం అవుతుందా. చెత్త ఎక్కడైనా చెత్తే. తెలుగుదేశం బలహీనత చేసిన పనులు చెప్పుకోలేక పోవడమే. స్కిల్ సెంటర్ల ద్వారా ఇన్ని పనులు చేశామా అని చంద్రబాబు అరెస్ట్ తర్వాత అర్థమైంది. భవిష్యత్ లో చేసే పనులు చెప్పుకుంటాం.

*యువకుడు:* గతేడాది గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగినప్పుడు 13లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇప్పుడు ఏపీ మొత్తం నిరుద్యోగమే ఉంది. ఈ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి, అసలు పెట్టుబడులు వచ్చాయా?

*నారా లోకేష్:* మనకు కోడిగుడ్డు మంత్రి ఉన్నారు. పెట్టుబడులు గురించి అడిగితే కోడి ముందా, గుడ్డు ముందా అని అంటారు. 13 లక్షల కోట్లు కాదు కదా. 13 రూపాయల పెట్టుబడులు కూడా రాలేదు. ఒక్క గ్లోబల్ కంపెనీ కూడా రాలేదు. ప్రభుత్వం ఇక్కడున్న కంపెనీలను వేధించి పక్క రాష్ట్రాలకు తరిమివేశారు. వచ్చే నెలలో మన బ్రాండ్ సీబీఎన్ వస్తారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే కంపెనీలు ఎలా వస్తాయో మీరే చూస్తారు. సైబరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, రింగ్ రోడ్డు చంద్రబాబు తీసుకువచ్చారు. నెల్లూరులో 37వేల మందికి ఉద్యోగాలు ఆనాడే కల్పించాం. మళ్లీ పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటాం.

*యువకుడు:* టీడీపీ ప్రభుత్వంలో దామరచర్లలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ ల ద్వారా 10వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఆ పరిశ్రమలు తరలివెళ్లాయి. టీడీపీ వచ్చిన తర్వాత పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తారా?

*నారా లోకేష్:* నెలలో మన ప్రభుత్వం వస్తుంది. గతంలో 35 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఆ పరిశ్రమలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నెల్లూరుకు కూడా పరిశ్రమలు తీసుకువస్తాం. మన లక్ష్యం 20 లక్షల ఉద్యోగాల కల్పన. వాటిల్లో ఎంఎస్ఎంఈ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసం కృషిచేస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.

*యువతి:* ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక చాలా మంది నష్టపోయారు. సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న మాకు నోటిఫికేషన్లు ఏం వస్తున్నాయో కూడా తెలియడం లేదు. 20 లక్షల ఉద్యోగాల్లో ఉపాధి పొందలేని వారికి ఎలాంటి సాయం చేస్తారు?

*నారా లోకేష్:* జగన్‌రెడ్డి మెగా డీఎస్సీ, 2.30 లక్షల ఉద్యోగాలు, జాబ్ కేలండర్, కానిస్టేబుళ్ల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పి మాటతప్పారు. సింగిల్ కేలండర్ ద్వారా ప్రతి ఏడాది అన్ని పోస్టులు ప్రకటిస్తాం. దీనికోసం డ్రీమ్ లైన్ పోర్టల్ ఏర్పాటుచేస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక చాలా మంది నష్టపోయారు. దానివల్ల సర్టిఫికెట్లు అందలేదు. 6 లక్షల మందికి సర్టిఫికెట్లు రాలేదు. దీనికోసం వన్ టైం సెటిల్ మెంట్లు చేసి సర్టిఫికెట్లు అందజేస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందిస్తాం.

*నజీమ్ మహ్మద్:* వీఆర్ స్కూల్ కు చరిత్ర ఉంది. ఇప్పుడు మూత పడింది. తిరిగి ప్రారంభిస్తారా? వీఆర్ గ్రౌండ్‌ను స్పోర్ట్ యాక్టివిటీకి మాత్రమే వినియోగించేలా చూడాలి. జాబ్ స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి.

*నారా లోకేష్:* వీఆర్ స్కూల్ విషయంలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. విద్య విషయంలో కేజీ నుంచి పీజీ వరకు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చర్యలు చేపడతాం.



# సైకో పాలనతో ఐదేళ్లు వృధా



- రహదారులకు జగన్ శాపం
- స్కూలుకి రంగులేస్తే చదువొస్తుందా?
- తెలుగు బిడ్డలంతా నా కుటుంబమే
- సంక్షేమం, అభివృద్ధి నా బాధ్యత
- గుంటూరు ప్రజగళంలో చంద్రబాబు



గుంటూరు (చైతన్యరథం): సైకో పాలన కారణంగా రాష్ట్రాభివృద్ధికి అమూల్యమైన ఐదేళ్ల కాలం వృధా అయ్యిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇక మనకు టైం లేదు. 12 రోజులే ఉంది. ఆ చిన్న పాప పసుపు చీర కట్టుకుని రెండు వేళ్లు చూపుతుంది. నా పాప భవిష్యత్తు మీదే చంద్రన్నా అంటున్నాడు బిడ్డ తండ్రి. మీ ఆశలు సఫలీకృతం కావాలంటే మే 13న చరిత్ర తిరగ రాయాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డికి రాజకీయాలకు అర్హత లేదు. గులకరాయి, కోడికత్తి డ్రామాలు ఆడేవ్యక్తి జగన్. బాబాయిని గొడ్డలి వేటుతో లేపేసి వేరే వారిపై నిందలు వేసే వ్యక్తి. నా జీవితంలో ఎప్పుడైనా నేరాలు, ఘోరాలు చేశానా? నేరాలు చేసేవారని తుంగలో తొక్కాను. వారు బయట తిరిగే పరిస్థితి లేకుండా చేశాను. ప్రభుత్వమంటే ప్రజల ఆస్తులు కాపాడాలి. ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలి. ఐదేళ్ల కాలాన్ని వృధా చేసుకున్నాం. ఇకపై ఆ తప్పు చేయకూడదు అని బాబు పిలుపునిచ్చారు. నేదు సూపర్ సిక్స్ తీసుకొచ్చాం. తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒకవైపు, రెండోవైపు జనసేనికులు ఉన్నారు. పవన్‌కళ్యాణ్ ఈ రాష్ట్రం బాగుండాలని, యువత భవిష్యత్తు బాగుండాలని వచ్చిన నాయకుడు. అందుకే సూపర్ సిక్స్ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేసామని కూటమి తరపున హామీ ఇస్తున్నానని చంద్రబాబు ప్రకటించారు.

## ఒక్క రోడ్డుపైనైనా తట్టెడు మట్టివేశాడా?

గుంటూరులోని ప్రతి ఇంటికి పట్టా ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తామని, టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఉచితంగా లబ్ధిదారులకు ఇస్తామని హామీ ఇచ్చారు. గుంటూరులో రోడ్లు బాగున్నాయా? అని ప్రశ్నిస్తూ.. కనీసం పట్టణంలోనైనా రోడ్లు బాగున్నాయా? అన్నారు. గుంటూరు రోడ్లు విశాలమైనవి. వాటిని బాగు చేస్తే గుంటూరు సుందర నగరం అవుతుంది. జగన్‌రెడ్డి ఒక్క రోడ్డునైనా బాగు చేశాడా అని అడుగుతున్నా? మొత్తం భ్రష్టుపట్టించారు. డ్రైనేజీల్లో పూడికలు తీయలేదు. కూటమి ప్రభుత్వం రాగానే గ్రామాలనుంచి మండల ప్రధాన కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రాలకు మళ్లీ పూర్తిగా రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటా. పోర్టులకు, ఎయిర్ పోర్టులకు వరల్డ్ క్లాస్ రోడ్లు వేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## తెలుగు గడ్డపై పుట్టినవాళ్లంతా నా కుటుంబీకులే

పెమ్మసాని చంద్రశేఖర్ అమెరికాలో సంపాదించి పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలని ఇక్కడకు వచ్చాడు. ఇలాంటి వారు కొన్ని వందలు, వేలమంది విదేశాలు వెళ్లారు. చంద్రశేఖర్‌లా మీరు అమెరికా వెళ్లాల్సిన అవసరం లేకుండా అక్కడ కంపెనీలతో ఇక్కడ నుంచే వ్యాపారం చేసేలా చూస్తాం. తెలుగుజాతికి ఆ సత్తా ఉంది. ఈ గడ్డపై పుట్టిన ప్రతీ ఒక్కరు తెలుగుజాతే. వారందరూ నా కుటుంబ సభ్యులే. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు నన్ను ఆదరించారు. నేను కూడా నా జాతిని నిలబెట్టాను. ఐటీని అభివృద్ధి చేసి తెలుగువారిని ప్రపంచం మొత్తం పంపించాను. నన్ను అరెస్టు చేసిన రోజు గుంటూరువాసులు చూపించిన ఆదరణ మర్చిపోను. ఆరోజు పోలీసులు అడ్డుపడ్డా నేదు స్వాగతిస్తున్నారు. ఇప్పుడు పోలీసులు సైకో చేతిలో లేరు. ఎన్నికల కమిషన్ చేతిలో ఉన్నారు. అందుకే మీరు ధైర్యంగా బయటకు రావాలి అని ఆడబిడ్డలు, ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.



## స్కూలుకు రంగులేస్తే చదువొస్తుందా?

ప్రతీ ఒక్కరు కూటమి మ్యానిఫెస్టో చదువుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఆదాయం పెంచడం తెలిసిన పార్టీ తెలుగుదేశం, ఉద్యోగాలు సృష్టించడం తెలిసిన పార్టీ. అందుకే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. గుంటూరులోనే ఐటీ టవర్లు కట్టి వర్క్ ఫ్రం హోం విధానం తీసుకొస్తాం. డీఎస్సీ వేస్తాం. జాబ్ క్యాలెండర్ పెడుతాం. పిల్లలందర్నీ బాగా చదివిస్తామని చంద్ర బాబు హామీలు గుప్పించారు. స్కూలు బిల్డింగులకు వైసీపీ రంగులు వేస్తే చదువు వస్తుందా తమ్ముళ్లు. విద్యావ్యవస్థను నాశనం చేశాడు. సాగునీటి వ్యవస్థను, ఆరోగ్య వ్యవస్థను నాశనం చేశాడు. అందుకే కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత -రాష్ట్రానికి అత్యద్భుత పాలన అందిస్తామని హామీ ఇస్తున్నా అని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.











చైతన్యరథం

## ఆవకాయ పట్టాలన్నా, ఐటీ కంపెనీ నడపాలన్నా

# మహిళలకే సాధ్యం

- భవిష్యత్‌లో మంగళగిరిని ఐటీ హబ్‌గా మారుస్తాం
- పై కేర్ డేటా సెంటర్ ఐటీ ఉద్యోగులతో నారా బ్రాహ్మణి ముఖాముఖి






మంగళగిరి, చైతన్యరథం: కష్టపడే తత్వం, పట్టుదలతో సాధించడం వంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతాయని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఆటోనగర్‌లోని పై కేర్ డేటా సెంటర్‌ను ఆమె సందర్శించారు. 2017లో ఐటీ మంత్రిగా నారా లోకేష్ గారి ఆహ్వానం మేరకు పై కేర్ కంపెనీ మంగళగిరికి వచ్చింది. ఈ కంపెనీలో ప్రస్తుతం 635 మంది యువతీయువకులు ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ... సరైన ప్రోత్సాహం ఇవ్వాలేకానీ మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు. ఒక ఐటీ కంపెనీలో ఇంతమంది మహిళలు పనిచేయడం నేను మొదటిసారి చూస్తున్నాను.నేనివ్వాళ హెరిటేజ్ ఫుడ్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహణలో భాగస్వామిని అయ్యానంటే అందుకు నా భర్త నారా లోకేష్, మా అత్తమామల సహకారమే కారణం. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయి. కొత్త కంపెనీల జాడ లేదు. యువత ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తాయి. నేను మీ యువత ను కోరేది ఒక్కటే. జాగ్రత్తగా ఆలోచించి ఓటేయండి. అభివృద్ధికి పట్టం కట్టండి. మన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాట వినబడదు. అలాగే..రాబోయే కాలంలో ఈ పై కేర్ కంపెనీ 10 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని నాకు నమ్మకం ఉందని బ్రాహ్మణి పేర్కొన్నారు.

పై కేర్ కంపెనీ చైర్మన్ శ్రీమన్నారయణ మాట్లాడుతూ 2014-19 మధ్య ఏపీకి వచ్చిన మొట్టమొదటి ఐటీ కంపెనీ మా ఈ పై కేర్ డేటా సెంటర్. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నారా లోకేష్ ఎంతో తపన పడేవారు. ఆయన ప్రోత్సాహం తోనే మంగళగిరిలో కంపెనీ ప్రారంభించాం. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సహ కారం అందలేదు. అయినప్పటికీ మేము ధైర్యంగా కంపెనీ నడుపుతున్నాం. భవిష్యత్‌లో మరింతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. కాగా నారా బ్రాహ్మణి తో మాట్లాడేందుకు ఐటీ ఉద్యోగులు ఉత్సాహం కనబరిచారు. భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు తీసు కొచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్యక్రమం జరిగినంతసేపు కంపెనీ ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తింది.



# లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన వెంకటగిరి ప్రముఖులు





నెల్లూరు: విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్న నారా లోకేష్ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. నెల్లూరు జిల్లా వెంకటగిరి రూరల్ మండల ఎంపీపీ తంబిరెడ్డి తనూజా రెడ్డి, ఆమె భర్త శివారెడ్డితో పాటు 20 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. నెల్లూరులోని పీఎస్ఆర్ కల్యాణమండపం వద్ద యువగళం క్యాంప్ లో వీరికి పసుపు కండువాలు కప్పి యువనేత సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలనే తరిమివేశారు. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్తున్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషిచేయాల్సిన అవసరం ఉంది. పార్టీలో చేరిన వారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపునకు కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటగిరి వైస్ ఎంపీపీ భూపతి సుధాకర్, ఎంపీటీసీ గోగుల మల్లికార్జున్, సీనియర్ నాయకులు గొట్లకుంట రామచంద్రారెడ్డి, పులి సుబ్రహ్మణ్యం రెడ్డి, గున్నేరి జనార్ధన్ రెడ్డి, కాపిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటగిరి సొసైటీ మాజీ అధ్యక్షులు తోట మురళీకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.





చైతన్యరథం

# నాన్న ఎక్కడున్నా... మనసంతా హిందూపూర్ లోనే!

- హిందూపూర్ ప్రజల సాగు, తాగునీటి కష్టాలు తీర్చింది బాలకృష్ణే!
- మీ అందరి ఆశీస్సులతో హిందూపూర్‌లో బాలయ్య హ్యాట్రిక్ ఖాయం
- స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళల సమావేశంలో నారా బ్రాహ్మణి



హిందూపురం: నాన్న బాలకృష్ణ ఎక్కడున్నా... మనసంతా హిందూపూర్‌లోనే ఉంటుందని నారా బ్రాహ్మణి అన్నారు. హిందూపురంలో స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... హిందూపూర్‌లో అత్యంత జటిలమైన తాగునీటి సమస్యను గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి 200 కోట్లతో పైప్‌లైన్ వేసి పరిష్కరించారు. హిందూపూర్‌లో స్కూళ్లు, హాస్పటల్, సిసి రోడ్లు, డ్రైన్లునిర్మించారు. హంద్రీనీవా ద్వారా చెరువులునింపి రైతులకు అండగా నిలచారు. తరచూ అధికారులను కలసి నిరంతరం నియోజకవర్గం ప్రజల కోసం పరితపిస్తుంటారు.

ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నో కార్యక్రమాలు చేశారు. కరోనా సమయంలో తన సొంతనిధులతో వెంటిలేటర్లు, ఆక్సిజన్ యూనిట్లు, శానిటైజర్లు, మెడిసిన్స్ వంటివి అందుబాటులో ఉంచి వైద్యసేవలు అందేలా చూశారు. ప్రతిరోజూ గ్రామీణ ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పటల్స్ హాస్పటల్ ద్వారా ఎంతోమంది వైద్యం అందించారు. మీకోసం నిరంతరం శ్రమించే బాలకృష్ణ గారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత హిందూపురం ప్రజలపై ఉంది.



## మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హిందూపూర్ మహిళలు కూడా ఉన్నత స్థానానికి చేరాలన్నదే నాన్న బాలకృష్ణ తపన. వారి కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. లేపాక్షి ఉత్సవాల నిర్వహణలో కీలకపాత్ర వహించారు. తద్వారా ఈ ప్రాంతం టూరిజం రంగంలో అభివృద్ధి చెందింది. ఇక్కడ మహిళల పవర్ చూస్తే నాన్న సినిమా చూసినట్లు అన్పిస్తోంది. హిందూపూర్ మహిళలు అన్న ఎన్టీఆర్, నాన్న బాలకృష్ణను ఎంతో ఆదరించారు. బాలకృష్ణ గారి కృషితో హిందూపూర్ పర్యాటక రంగంలో అభివృద్ధి చెందింది. ఇక్కడి మహిళలు నాన్నగారిపై ఎంతో ఆప్యాయత చూపిస్తారు. స్త్రీశక్తి ద్వారా ఇక్కడి మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. ఎన్టీఆర్ రాష్ట్ర మహిళలను తమ బిడ్డల్లా చూసుకున్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళలు విద్యావంతులు కావాలని దేశంలోనే మొదటి మహిళా వర్సిటీ స్థాపించింది కూడా ఎన్టీఆరే. మహిళలు రాజకీయాల్లో యాక్టివ్ గా ఉండాలని వారికి స్థానికసంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారు.

## మహిళల సాధికారతకు చంద్రబాబు చేయూత

చంద్రబాబునాయుడు కూడా అదే బాటలో మహిళలను ప్రోత్సహించారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారు. ఆయన కృషివల్లే ఈరోజు డ్వాక్రా సంఘాలు అనేక ఉత్పత్తులను విదేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నాయి. ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల్లో రిజర్వేషన్ కల్పించారు. మహిళ లు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది చంద్రబాబే. యువనేత నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా మహిళల స్వయం ఉపాధికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మా ఇద్దరు అక్కా చెల్లెళ్లను నాన్న బాలకృష్ణ ఎంతో ప్రోత్సహించారు. నన్ను పైచదువులకు అమెరికా, సింగపూర్ పంపించారు. నన్ను కూతురులా కాకుండా కొడుకులా చూసుకున్నారు. నేను హెరిటేజ్ సంస్థను, ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండోఅమెరికన్ క్యాన్సర్ సెంటర్ నడపగలుగుతున్నానంటే నాన్న ప్రోత్సహం తోనే. హిందూపూర్ టిడిపికి కంచుకోట. రాబోయే ఎన్నికల్లో మీఅందరూ ముద్దుగా పిలుచుకునే బాలయ్య అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి, చిన్నకుమార్తె తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్లకు వైసీపీ టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ బెదిరింపులు

శ్రీకాకుళం,చైతన్యరథం: ఆంధ్రప్రదేశ్‌లోని వాలంటీర్లపై వైసీపీ ఎమ్మెల్సీ, టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కండువా వెయ్యాని, రాజీనామా చెయ్యని వాలంటీర్ మే 5 వ తారీఖు అనంతరం ఉండరని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ కండువా వేసుకుని రాజీనామా చేసి తాను చెప్పిన విధంగా నడుచుకుంటారో.. ఆ వాలంటీర్ మాత్రమే కొనసాగుతాడని ఆయన కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు రాజీనామా చెయ్యకుండా.. పార్టీ కండువా వేసుకోకుండా ఉండే వాలంటీర్ ఉంటే.. వారు మనకు పని చెయ్యరని చెప్పారు. ఆ క్రమంలో వారిపై దృష్టి సారించామని దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. అలాంటి వాలంటీర్లు.. ఎవరైనా రాజీనామా చెయ్యకుండా ఉంటే.. ఈ రోజే రాజీనామా చెయ్యాలని లేదా మే 3వ తేదీ లోపు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా ఆయన హుకుం జారీ చేశారు. అలా రాజీనామా చెయ్యని వాలంటీర్ మనకు అక్కర లేదని.. అలాంటి వాడి అవసరం కూడా లేదన్నారు. అయితే అతడి స్థానంలో మరొకరు వస్తారని తెలిపారు. ఈ పదిరోజులు ఎన్నికల్లో ఎవడు పని చేస్తే వాడే మనకు తర్వాత కాలంలో వాలంటీర్‌గా కొనసాగుతాడని దువ్వాడ శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మేనిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్ద పీట

## - టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, చైతన్యరథం: శ్రమ దోపిడీని ఎదిరించి శ్రమ శక్తి గెలుపొందిన మహోజ్వల చారిత్రాత్మక దినం... మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతమిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేసామన్నారు.

ఈమేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తాం. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తాం. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేము చేయం. అందుకే జీవో 21 రద్దు చేసి ఫైన్‌ల భారం తగ్గిస్తాం. అలాగే వాహనాలపై వైసీపీ ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను తగ్గించడానికి కృషిచేస్తాం. ఇకపోతే గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింప చేస్తాం. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం కలిగిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు. కార్మిక సంక్షేమమే పరమావధిగా తాము తీసుకున్న ఈ నిర్ణయాలను చిత్తశుద్ధితో అమలుచేస్తామని హామీ ఇస్తూ... మరోసారి కార్మిక సోదరులందరికీ చంద్రబాబు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు వైసీపీని క్షమించరు

**జగన్‌రెడ్డికి రాజకీయ ఆలోచన లేదు**

**బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్**

అమరావతి, చైతన్యరథం: బీజేపీ జాతీయ పార్టీ కనుక తమకంటూ మేనిఫెస్టో ఉందని, టీడీపీ,జనసేన కలిసి వారి మేనిఫెస్టోను విడుదల చేశాయని, ఈ రెండు మేనిఫెస్టోల అమలతో ప్రజల ఆకాంక్షలను తమ మూడు పార్టీలు తీరుస్తాయని బిజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ తెలిపారు. టీడీపీ-జనసేన మేనిఫెస్టోను తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇక్కడి ప్రజలు ఓటర్ల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత కూటమిపై ఉందని, ఈ మూడు పార్టీలు త్రివేణి సంగమంలా కలిశాయని, జాతీయ, ప్రాంతీయ ఆకాంక్షలు కలయిక జరిగిందని అన్నారు.
కూటమిలో సఖ్యత లేదని ఆరోపణలు చేస్తున్న వారికి రాజకీయ ఆలోచన లేదని విమర్శించారు. జగన్ మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చారని, మద్యం నిషేధించిన తర్వాత ఓట్లు అడుగుతామని చెప్పారని, కానీ ఇప్పుడు ఆ పార్టీలోని వ్యక్తులే మద్యం తయారుచేస్తున్నారని తప్పుపట్టారు. వీరు అమ్ముతున్న మద్యం వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని, మహిళలకు వైసీపీ ఇచ్చిన హామిని మరిచిందని ధ్వజమెత్తారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు, వైసీపీని క్షమించరని అన్నారు. ఏపీలో అవినీతి పెద్ద ప్రచారం అంశమన్నారు. రాష్ట్రంలో ఇసుక, భూదోపిడీ జరిగాయని అన్నారు.

### నేడు రాష్ట్రానికి బిజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

అమరావతి, చైతన్యరథం: బిజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకు, అనకాపల్లిలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరనున్నారు.

## టీడీపీ ఎన్నికల సమన్వయకర్తల నియామకం

అమరావతి, చైతన్యరథం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేసానుసారం ఈ క్రింది వ్యక్తులను ఆయా నియోజకవర్గాలకు ఎన్నికల సమన్వయకర్తలుగా నియమించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

| సంఖ్య | నియోజకవర్గం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | మడకశిర | కె. ఈరన్న | అనంతపురం పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త |
| 2 | చంద్రగిరి | సి.ఆర్. రాజన్<br>శ్రీరామినేని చంద్ర ప్రకాష్ | చిత్తూరు పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త |
| 3 | గాజువాక | టి. హర్షవర్ధన ప్రసాద్ | అరకు పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త |
| 4 | భీమిలి | కోరాడ రాజబాబు | పాతపట్నం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త |
| 5 | నూజివీడు | ముద్రబోయిన వెంకటేశ్వరరావు | గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త |
| 6 | మైలవరం | కె విజయబాబు | తిరువూరు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త |
| 7 | విజయవాడ ఈస్ట్ | యం.వి.ఆర్. చౌదరి | జగ్గయ్యపేట నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త |

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తిని కుబేరనాథ్

అమరావతి,చైతన్యరథం: తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆదోనికి చెందిన బత్తిని కుబేరనాథ్‌ను, టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా రైల్వే కోడూరుకు చెందిన సయ్యద్ మెమతాజ్ బేగంను నియమించినట్లు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈమేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.




'మేము సైతం.. రాష్ట్రం కోసం' అంటూ వివిధ రంగాల ప్రొఫెషనల్స్ తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో అడుగు కలిపారు. చంద్రబాబు సంకల్పానికి సంఘీభావం తెలిపారు. చీరాలలో బుధవారం నిర్వహించిన ప్రజాగళం సభకు హాజరైన చంద్రబాబును కలిసి.. తెలుగుదేశానికి మద్దతు ప్రకటించారు. గ్రామం నుంచి రాష్ట్రం వరకూ -ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పాలన అవసరం చాలా ఉందని, అందుకు కూటమిని గెలిపించుకుంటామని ప్రొఫెషనల్స్ చంద్రబాబుకు స్పష్టం చేశారు.

## టీడీపీ రాష్ట్ర కమిటీలోకి పలువురు నాయకులు

అమరావతి, చైతన్యరథం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేసానురం రాష్ట్ర కమిటలోకి పలువురు నాయకులను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈమేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

| సంఖ్య | నియోజకవర్గం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | పత్తికొండ | కె.ఈ. ప్రభాకర్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 2 | పాణ్యం | ఏరాసు ప్రతాప్ రెడ్డి | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 3 | గుంతకల్ | ఆర్ జితేంద్ర గౌడ్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 4 | కడప | వి.ఎస్. అమీర్ బాబు | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 5 | నూజివీడు | ముద్దరబోయిన వెంకటేశ్వరరావు | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 6 | బాపట్ల | చీరాల గోవర్ధన్ రెడ్డి | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 7 | నంద్యాల | భూమా బ్రహ్మనందరెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 8 | రాయదుర్గం | పూల నాగరాజు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 9 | కడప | జి. లక్ష్మిరెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 10 | ఆత్మకూరు | మెట్టుకూరు ధనుంజయ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 11 | తెనాలి | కత్తెర సురేష్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 12 | అనంతపురం అర్బన్ | తమ్మినేని నటేష్ చౌదరి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 13 | చిలకలూరిపేట | మల్లెల రాజేష్ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 14 | నందికొట్కూరు | కాకరవాడ చిన్న వెంకట స్వామి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 15 | యలమంచిలి | కర్రి సాయి కృష్ణ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 16 | చంద్రగిరి | చమరపాకు దివాకర్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 17 | ప్రొద్దుటూరు | నంద్యాల కొండారెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 18 | అమలాపురం | వాసంశెట్టి సత్య | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 19 | అనంతపురం అర్బన్ | సాకె గంపన్న | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 20 | రాయచోటి | ఎస్.ఎం.డి. ముస్తక్ హుస్సేన్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 21 | కోవూరు | చెముకుల కృష్ణ చైతన్య యాదవ్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 22 | కోవూరు | రావెళ్ల వీరేంద్ర చౌదరి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 23 | పులివెందుల | తూగుట్ల మధుసూధన్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 24 | నందిగామ | యలగల నూకానమ్మ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 25 | గూడూరు | కానుమూరి హరిచంద్రరెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 26 | ఉదయగిరి | ఎల్.సి.వి. రమణరెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 27 | రాజానగరం | గంగిశెట్టి సూర్య సత్యనారాయణ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 28 | రాజానగరం | కంటె కేశవ రావు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |

# ప్రజా ఆమోదయోగ్యంగా కూటమి మేనిఫెస్టో

- వృధా ఖర్చులు నియంత్రించి ఆదాయాలు పెంచుతాం
- పరిశ్రమలు, అగ్రికల్చర్, ఆక్వాకల్చర్‌లను అభివృద్ధి చేస్తాం
- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- సింగిల్ డిజిట్ నుండి డబుల్ డిజిట్‌లోకి రాష్ట్ర వృద్ధిని తీసుకెళ్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

అమరావతి, చైతన్యరథం: కూటమి మేనిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలే చెబుతున్నారని, కూటమి మేనిఫెస్టోపై వైసీపీ తప్ప మిగిలిన రాజకీయ పార్టీలన్నీ మెచ్చుకున్నాయని, ఈ మేనిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. బుధవారం నాడు ఆయన మీడియా(జూమ్ మీటింగ్) సమావే శంలో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని వినాశనం చేసింది. వినాశనం నుండి ఉన్నతి స్థితికి తీసుకువెళ్లడానికి ప్రజా మేనిఫెస్టోను రూపొందించాం. ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది. ఇప్పటికే రూ.14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. ఈ మేనిఫెస్టోను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. దాన్ని నివృత్తి చేయడం కూటమి బాధ్యత. ఉన్న సహజ వనరులను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి చాలా ఆదాయం చేకూరుతుంది. ఉన్న వనరులను వినియోగించుకుని ప్రైవేట్ పరం అవుతున్న ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు మళ్లించడం ద్వారా ప్రభుత్వం ఆదాయం పెరుగుతుంది. దీంట్లో వైసీపీ పూర్తిగా ఫెయిల్ అయ్యింది. మైన్స్‌ను దుర్వినియోగం చేశారు. మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారు. పక్కదారి పడుతున్న సొమ్ములను ప్రభుత్వానికి మళ్లిస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.

**వృధా ఖర్చులను నివారిస్తాం-సొంత ఆదాయాన్ని పెంచుతాం**

డీబీటీ ఇస్తున్నామని చెబుతూ వైసీపీ ప్రభుత్వం అనవసర ఖర్చులను పెట్టింది. ఉదాహరణకు అక్కర లేని అడ్వైజర్లు ఎంతోమంది ఉన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే ఇలాంటి వేస్ట్ ఖర్చులను తగ్గించి ఇలాంటి అడ్వైజర్లను తొలగిస్తాం. రెవెన్యూ రేషియో చాలా తక్కువగా ఉంది. జగన్ రెడ్డి, జే గ్యాంగ్ దోపిడీతో ట్యాక్స్ రెవెన్యూ అంతా తగ్గిపోయింది. దాన్ని దారిలోకి తీసుకు వస్తాం. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ కూడా పెద్దగాలేదు. ట్యాక్స్ జీఎస్డీపీ రేషియోలో ఏపీ ప్రభుత్వం చాలా తక్కువ స్థాయిలో ఉంది. కూటమి అధికారంలోకి రాగానే ట్యాక్స్‌లు పెంచకుండా ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకునేలా చర్యలు తీసుకుంటాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ట్యాక్సేషన్‌లో ఎవరైనా ట్యాక్స్ కట్టకుంటే వారికి నోటీసు ఇచ్చినప్పుడు 50% లేదా 80% కట్టి కోర్టుకు వెళతారు. ఆ విధానం ఓన్ ట్యాక్స్ రెవెన్యూలో లేదు. దాన్ని కూడా తీసుకు రావాల్సి ఉంది. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకోవడానికి ఉన్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుంటే ఆదాయం పెరుగుతుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో మనకు 14 ఫైనాన్స్ కమిషన్ 2% పెంచితే 15 ఫైనాన్స్ కమిషన్‌లో గత సంవత్సరం 41% ఉన్న స్టేట్‌కు ఇచ్చే రెవెన్యూను 40% కి తగ్గించారు. 1% శాతం తగ్గటంతో రాష్ట్రానికి రూ. 1500 కోట్లు కేంద్ర నిధుల్లో కోత పడింది. నేడు కేంద్రం మనకు సపోర్టు చేస్తుంది. 16 ఫైనాన్స్ కమిషన్‌తో చర్చించి రాష్ట్రానికి రావాల్సిన గ్రాంట్‌ను 50 శాతం పెంచేలా కృషి చేస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.

**డబుల్ డిజిట్‌కు రాష్ట్ర వృద్ధి రేటు**

టీడీపీ ప్రభుత్వంలో ఎకనామిక్ గ్రోత్ రేట్ డబుల్ డిజిట్ లో ఉంటే.. వైసీపీ దాన్ని సింగిల్ డిజిట్ కు తెచ్చింది. కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ డబుల్ డిజిట్‌కు జీఎస్డీపీని తీసుకు వస్తాం. అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం యావరేజ్‌గా 12 వేల కోట్ల కంటే ఎక్కువ ఖర్చు పెట్టలేదు. అందులో మళ్లీ జీతాలు కూడా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో అభివృద్ధి దూరం అయ్యింది. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేకపోయారు. అభివృద్ధి ఉంటే అక్కడ ఆదాయం సృష్టి జరుగుతుంది. దాంతో రాష్ట్రంలో ఆదాయం పెరిగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

టీడీపీ మేని ఫెస్టోతో బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుంది. యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధిక ధరలు నియంత్రణలోకి వస్తాయి. అనవసరమైన ఖర్చులు అదుపులోకి వస్తాయి. చిరు వ్యాపారులకు, మహిళకు మేలు జరుగుతుంది. పనుల కల్పనతో రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. రూరల్ ఎకానమి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకం. వైసీపీ పాలనలో ఆగ్రో ఇండస్ట్రీలు అన్ని దెబ్బతిన్నాయి. కోఆపరేటివ్ సిస్టమ్‌ను డవలప్ చేయాల్సి ఉంది. ఆగ్రోప్రొసెస్ ఇండస్ట్రీస్, హార్టీకల్చర్, ఆక్వాకల్చర్, లైవ్ స్టాక్ లు అన్నీ కూడా రాష్ట్ర గ్రోత్‌ను పెంచేవి. ఇప్పుడు ఇవి అన్నీ కూడా పడిపోయాయి. వీటిని గాడిలో పెడితే రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుంది. సంపద పెరిగే విధంగా అన్ని సెక్టార్‌లపై దృష్టి పెడతాం.

**కొత్త పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి-ఆదాయం**

ఈ ఐదు సంవత్సరాల్లో ఇండస్ట్రియల్ సెక్టార్ నెగిటీవ్ గ్రోత్‌లోకి పడిపోయింది. ఉన్న పరిశ్రమలు పారిపోయాయి. జగన్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ రాలేదు. దాన్ని మళ్లీ సెట్ రైట్ చేయాలి కొత్త పరిశ్రమలను తీసుకు రావాలి. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు వస్తే ఆదాయం పెరుగుతుంది. పేదల ఆదాయం పెరుగుతుంది.



పేదలు, యువతను దృష్టిలో పెట్టుకుని కూటమి మేనిఫెస్టోను రూపొందించాం. 100శాతం హామీలను అమలు చేయగలిగే మేని ఫెస్టో ఇది. ఎటువంటి సందేహాలు అక్కరలేదు. వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ సర్వ నాశనం అయ్యింది. వైసీపీ పాలనలో పేదలకు ఆరోగ్యం అందని పరిస్థితి నెలకొంది. పేదల ఆరోగ్య రక్షణకు కూటమి కట్టుబడి ఉంది. ఓవరాల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకువస్తాం. ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్‌లను ఇచ్చి విద్యార్థులను ఆదుకుంటాం. ఇండస్ట్రీస్, అగ్రికల్చర్ సెక్టార్‌లు భాగుపడితే... ఆటోమెటిక్‌గా సర్వీస్ సెక్టార్ బాగుపడుతుంది. సర్వీస్ సెక్టార్‌ను వైసీపీ నాశనం చేసింది. టూరిజం, ఐటీలను పట్టించుకోలేదు. రాష్ట్రానికి ఆదాయం పెంచాలన్న ఆలోచన చేయలేదు. వాళ్ల సొంత ఆదాయం పెంచుకోవడంపైనే శ్రద్ధపెట్టారు. సంక్షేమంతో పాటు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమి మేనిఫెస్టోను తయారు చేశారు. కూటమి మేనిఫెస్టోతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని యనమల పేర్కొన్నారు.

## గాజు గ్లాసు గుర్తుపై..

# హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి

- ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న వైసీపీ అభ్యర్థులు ఎంవివి సత్యనారాయణ, మేకపాటిలపై చర్యలు తీసుకోవాలి
- అనంతపురం ఎమ్మెల్యేకు తొత్తులా వ్యవహరిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డిని ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలి
- ఎన్నికల కమిషన్‌ను కోరిన వర్ల రామయ్య

అమరావతి, చైతన్యరథం: హైకోర్టు ఆదేశాలను అర్థం చేసుకొని జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఎవ్వరికీ కేటాయించవద్దని, గాజు గ్లాసు గుర్తును ఫ్రీజ్ చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఎన్నికల కమిషన్‌ను కోరారు. అనంతపురంలో వైసీపీ నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డిపై, ఎన్నికల ప్రచారాల్లో ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న విశాఖ ఎంపి సత్యనారాయణ, ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ...



**గాజు గ్లాసు గుర్తును ఫ్రీజ్ చేయాలి....**

"జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎన్నికల సంఘం తప్పుగా అర్థం చేసుకుంది. ఎక్కడైతే జనసేన పార్టీ పార్లమెంటుకు పోటీ చేస్తుందో ఆ పార్లమెంటు పరిధిలో ఉన్న 7అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులెవ్వరికీ గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఒక పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క స్థానంలోనైనా జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లైతే మిగిలిన 6 స్థానాలతో పాటు పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు స్పష్టంగా చెప్పింది. కానీ ఎన్నికల సంఘం మాత్రం కోర్టు ఆదేశాలను తప్పుగా అర్థం చేసుకొని జనసేన పోటీ చేయని ఏ స్థానంలోనైనా గాజు గ్లాసు గుర్తును ఎవరైనా కోరితే ఇస్తామని ఎన్నికల కమిషన్ చెబుతుంది. ఈ విధానం సరైనది కాదు. మా అభ్యర్థనలను ఎన్నికల కమిషన్ అర్థం చేసుకోవడం లేదు. కూటమి విజయాన్ని ఆపాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో మేము కోర్టుకు వెళ్ళవలసి వచ్చింది" అని తెలిపారు.

**పోలీసు అధికారిగా ఉండేందుకు డీఎస్పీ వీరరాఘవరెడ్డి అనర్హుడు....**

"అనంతపురంలో పనిచేస్తున్న డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యేకు బంధువవ్వడంతో వైసీపీకి ఓటు వేయండని బహిరంగంగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ రకంగా డీఎస్పీ వ్యవహరిస్తుంటే స్థానిక ఎన్నికల అధికారులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదు. అతను పోలీసు అధికారిగా ఉండడానికి అనర్హుడు. ఎన్నికల విధుల్లో అతను ఉండకుండా తక్షణమే అతన్ని బదిలీ చేయాలి" అని డిమాండ్ చేశారు.

**ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసీపీ నాయకులపై కేసు నమోదు చేయాలి...**

"విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాణ నోటికి అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాడు. రాజకీయ లబ్ది పొందాలని, ఏదో రకంగా తిరిగి అధికారంలోకి రావాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఉదయగిరి నియోజకవర్గంలో ఎవరైనా తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ఊరినుంచి బహిష్కరిస్తామంటూ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అతనిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగితే వైసీపీ నాయకులు పెట్టి బేడా సర్దుకొని శంకరగిరి మాణ్యాలు పలకడం తథ్యమని తెలిసి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దొంగదారులు తొక్కుతున్నారు. ఓటర్లపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.

**వైసీపీ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు...**

"వైసీపీ నాయకులు ఎన్ని అడ్డ దారులు తొక్కినా ప్రజలు వారి మాయలో పడడం లేదు. ఎన్డీఏ కూటమిని ప్రజలు కోరుకుంటున్నారు. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి అబద్ధపు పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇకనైనా జగన్ రెడ్డి పద్ధతిని మానుకొని ధైర్యంగా ప్రజాక్షేత్రంలో మాతో తలపడాలి. కూటమి మ్యానిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలు అభినందించారు. వైసీపీ మ్యానిఫెస్టోను ఎవ్వరూ నమ్మడం లేదు, అంగీకరించడం లేదు" అని వర్ల రామయ్య అన్నారు.

చైతన్యరథం

# మేనిఫెస్టోతో రైతులకు పూర్వ వైభవం



- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం
- పంటకు తోడుగా పాడి అభివృద్ధి
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి,చైతన్యరథం: వైఎస్ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దివాళా తీసిన రైతాంగానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా టీడీపీ,జనసేన విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో హామీలను ప్రకటించినట్లు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ మేని ఫెస్టోలో వ్యవసాయరంగానికి పెద్ద పీట వేసినట్లు వెల్లడించారు. రైతులకు ఏడాదికి పెట్టుబడి సాయం కింద రూ.20వేలు అందిస్తామని చెప్పారు. మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలోని కూట మికి వ్యవసాయం, రైతుల గురించి స్పష్టమైన అవగాహన ఉంది. రైతాంగానికి ఏం చేయాలో, వ్యవసాయ రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి తెలుసు. గతంలో వ్యవసాయాన్ని ఎలా నిలబెట్టాలి అనే అంశాలపై లోతైన పరిశీలన చేసిన వ్యక్తి చంద్రబాబు. జగన్ అవగాహన లోపం, బాధ్యతా రాహిత్యంతో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ రైతులకు పూర్వ వైభవం తేవాలన్నదే చంద్రబాబు సంకల్పం. అందుకే ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ రైతులకు అండగా ఉం డేలా హామీలిచ్చింది. పాడి పంటలకు తోడుగా ఉంటా మని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. పంటకు తోడుగా పాడి ఉండాలి. నేడు పాడి కుటుంబ పోషణలో, పిల్లల చదు వులో పెద్ద ఎత్తున తోడ్పాటునంది స్తోంది. అలాంటి పాడి అభివృద్ధికి తోడ్పాటునందించిన ప్రభుత్వం టీడీపీ. టీడీపీ హయాంలో పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేశారు. నాణ్యమైన పాల దిగుబడికి టీడీపీ ప్రభుత్వం సహకరించింది. టీడీపీ హయాంలో నాణ్యమైన దాణ, పశువైద్యం, సబ్సిడీతో మందులు, గోకులాలు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటునందించారు. గోశాలలు, గోపాల మిత్రలను రిక్రూట్ చేసి పశువులకు వైద్యం అందేలా చూశారు. ఈ వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలు పాడి రంగం మరుగునపడింది. గ్రామ సీమల్లో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు ఉద్దేశం. వైసీపీ పాలనలో భూసార పరీక్షలు మచ్చుకకు కూడా కానరావడంలేదు. టీడీపీ మైక్రో ఇరిగేషన్‌కు సబ్సిడీని అందించి రైతులకు ప్రోత్సాహం ఇచ్చింది. వైసీపీ హయాంలో వ్యవసాయ భూములు బీడు భూములుగా మారాయి. నాడు జలసిరి ద్వారా బోర్లు వేయించి రైతులను ఆదుకున్నారు. 5 లక్షల సోలార్ పంపు సెట్లు బోర్లకు అందించారు. 13లక్షల ఎకరాల భూములకు మైక్రో ఇరిగేషన్ ద్వారా నీరు అందించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు హయాంలో 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించారు. ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే చంద్రబాబు ధ్యేయం. చంద్రబాబు విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా ఉన్నారు. వైసీపీ పాలనలో రైతు దగా పడ్డాడు. మోసపోయాడు. వైసీపీ దగా, మోసాలనుండి టీడీపీ రైతాంగాన్ని ఆదుకుంటుంది. ఆ చర్యలన్నీ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో 68వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 23 ప్రాజెక్టులు పూర్తి చేసింది. ఉన్న 32 లక్షల ఎకరాలకి నీటిని స్థిరీకరించారు. అదనంగా 7 లక్షల ఎకరాలకు నీటి సరఫరా సౌకర్యం కల్పించారు. వైసీపీ ప్రభుత్వం అదనంగా ఒక్క ఎకరాకి కూడా నీరు అందించలేదు. ఉన్న ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోతే కనీసం మరమ్మత్తులు కూడా చేయలేకపోయింది. టీడీపీ నేతృత్వంలోని కూటమి సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా చెప్పింది. ఉత్తరాంధ్రలోని వంశధార నాగావళి నదుల అనుసంధానం మొదలుకొని వంశధార ప్రాజెక్టు, వంశధార రెండవ దశని, తోటపల్లి ఆధునీకరణ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. గోదావరి నుంచి కృష్ణాకు నీటిని తరలించడం ద్వారా కృష్ణా ఆయకట్టుకు నీరు సమృద్ధిగా ఉంటుంది. అప్పుడు శ్రీశైలం నుండి దిగువకు అవసరమైన నీటిని రాయలసీమకు తరలించి రాయలసీమను రత్నాల సీమగా మారుస్తామని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## ఒక్క ఛాన్స్ అయిపోయింది..

# జగన్‌ను ఇంటికి పంపడమే మిగిలింది

- ఛాన్సు ఇచ్చినందుకు రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టాడు
- జగన్ గ్రాబింగ్ యాక్టు నెపం కేంద్రంపై నెట్టేసే కుట్ర
- కూటమి పాలన మొదలైన 100 రోజుల్లోనే గంజాయి ముఠాలకు ముకుతాడు
- సెజ్ బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తాం
- అచ్యుతాపురం వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్





అమరావతి, చైతన్యరథం: '2019 ఎన్నికల్లో జగన్ ప్రతి ప్రాంతం తిరిగి అమ్మా.... ఒక్క ఛాన్స్ ఇవ్వండని కోరాడు. చెల్లెమ్మ నాన్న లేని బిడ్డను.. ఒకసారి అవకాశం ఇవ్వండి అని అడిగాడు. ఆయన చాలా కరెక్టుగానే అడిగాడు. ప్రజలు కరెక్టుగానే అర్థం చేసుకొన్నారు. 2019లో జగన్ అడిగిన ఒక ఛాన్స్ ఇచ్చేశారు. ఎన్నో ముద్దులు పెట్టి, బుగ్గలు నిమిరి అడిగినందుకు ఒక్క ఛాన్స్ ప్రజలు మాట తప్పకుండా ఇచ్చారు. ఇక చాలు... పాపం అని ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ కే అదే ప్రజలకి భవిష్యత్తు లేకుండా చేశాడు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అంధకారం చేశాడని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ కు ఇచ్చిన ఒక్క ఛాన్సు చాలు. ప్రజలు ఈసారి వారి భవిష్యత్తుకు ఛాన్సు ఇచ్చుకోవాలి... భరోసా ఇచ్చే కూటమికి ఛాన్సు ఇవ్వాలని కోరారు. రాష్ట్రాన్ని మళ్లీ పురోగమన బాటలోకి తీసుకెళ్లే పాలనకు అండగా నిలవాలన్నారు. బుధవారం ఎలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో నిర్వహించిన వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'ప్రజలు వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకునే ఛాన్సు ఇది. ఒక్కసారి ఛాన్సు అడిగిన పాలకుడు ఎన్ని దాష్టీకాలు చేశాడో మీకు తెలుసు. మరోసారి అదే తప్పు జరగకుండా చూసుకోండి. నాకు ప్రజల కోసం పోరాటం మాత్రమే తెలుసు. నేను సంపూర్ణంగా ప్రజల కోసం పని చేస్తా. మీరు ఎన్నుకున్నవారితో పని చేయించే బాధ్యత తీసుకుంటాను. పోలవరం పునరావాస బాధితులకు ఎంత అండగా నిలబడతానో, సెజ్ లలో భూములు కోల్పోయి నష్టపోయిన రైతులకీ అంతే అండగా నిలబడి న్యాయం చేస్తాను" అని అన్నారు.

### కేంద్రం మీదకు తోసేసే కుట్ర

ప్రజల ఆస్తులన్నీ కాజేసే కుట్రతో తీసుకొచ్చిన జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అంశాన్ని ఇప్పుడు వైసీపీ నాయకులు కేంద్రం మీదకు తోసి చేతులు దులుపుకుందామనే కొత్త పన్నాగం పన్నారు. కేంద్రం చట్టం తీసుకొచ్చిందని కొత్త పాట పాడుతున్నారు. కేంద్రం దేశంలోని అన్ని రకాల భిన్నమైన పరిస్థితులు, పరిణామాలు, ఇతర బోలెడు అంశాలను ప్రాతిపదికగా తీసుకొని కొన్ని చట్టాలను ముసాయిదా రూపంలో రాష్ట్రాలకు పంపుతుంది. దాన్ని రాష్ట్రాలు తమకున్న పరిస్థితులకు అనుగుణంగా ముసాయిదాను అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకోవల్సి ఉంటుంది. వైసీపీ ప్రజల ఆస్తులపై కన్నేసి, మొత్తం దోచుకోవాలనే కోణంలో మరిన్ని అదనపు అంశాలను జోడించి, తమకు అనుకూలంగా ఉండేలా "జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు"ను తీసుకొచ్చింది. వైసీపీ ప్రజల ఆస్తులను కాజేయడానికి చేసిన కుట్ర. ఈ చట్టం ప్రకారం మన భూమి ఎవరైనా కబ్జా చేస్తే కనీసం కేసులు, కోర్టులు కూడా ఉండవు. జగన్ నియమించిన అధికారుల వద్దకు వెళ్లాలి. వారు ఎవరి మాట వింటారో అందరికీ తెలుసు. మన ఆస్తిలో మనం కొన్ని రోజుల పాటు ఉండకపోతే అది అన్యాక్రాంతం అయి, మనకు తెలియకుండానే చేతులు మారిపోతుంది. ఆస్తులకు సంబంధించి ఒరిజినల్ పత్రాలు మన దగ్గర ఉండవు. జిరాక్స్ పత్రాలే ఇస్తారట. ఒరిజినల్స్ ప్రభుత్వమే ఉంచేసుకొంటుంది. అత్యవసరంలో మన ఆస్తులు తాకట్టు పెట్టుకోవడానికి కూడా కుదరదు. ఇలాంటి సవాలక్ష నిబంధనలు ఈ జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టులో ఉన్నాయి. జగన్ కు ఓటేస్తే మన సొంత ఆస్తులన్నీ గాలిలో దీపాలే అవుతాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా... ఆరోగ్య విప్లవం అవుతుంది

ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, దానికి సంబంధించి డిజిటల్ కార్డుల పంపిణీ అనేది దేశంలోనే ఓ ఆరోగ్య విప్లవం అవుతుంది. పేదవాడు తనకు కష్టం వస్తే దర్జాగా కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవచ్చు. తమకు అందుబాటులో ఉండే పెద్ద ఆస్పత్రిలో చికిత్స పొందవచ్చు. దీనికి ప్రతి ఏటా ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది. దీంతో పేదలకు పూర్తి స్థాయి ఆరోగ్య భరోసా లభిస్తుంది. దీంతోపాటు మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల సాయం, 10 మందికి ఉపాధినిచ్చే స్టార్టప్, చిన్న పరిశ్రమలకు రూ.10 లక్షల రాయితీ ఇవ్వడం అనేది యువతను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దుతుంది. అలాగే ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి కోసం కూటమి కట్టుబడి ఉంది. ఉపాధి జోన్లను ఏర్పాటు చేసి, స్థానికంగా ఉండే ఉద్యోగాలను యువతకు అందేలా చేస్తాం. దేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయలేని విధంగా యువత నైపుణ్య గణాంకాలపై సర్వే చేస్తాం. యువ శక్తి ఆలోచనలు, వారు ఏం కావాలనుకుంటున్నారు.. వారిలో ఉన్న ప్రతిభ ఏమిటి అనే దానిపై సర్వే చేసి, దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తాం. చేయూత అందిస్తాం. కూటమి పాలన యువత కల అయిన మెగా డీఎస్సీతోనే శుభప్రదంగా మొదలు అవుతుంది. ప్రజల కోసం, యువత కోసం ఓ సగటు కూలీలా పని చేస్తాను. వారికి నిరంతరం అందుబాటులో ఉండే పెద్దన్న పాత్రను తీసుకుంటాను. చాలా మంది కోరుకుంటున్నట్లు సీఎం పదవి అనేది కాలం నిర్ణయిస్తుంది. అప్పటివరకు నా డ్యూటీ నేను నిజాయతీగా నిర్వహిస్తాను. ప్రజల కోసం, ప్రజల్లో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో నిలబడే సేవకుడిని అవుతానని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### కన్నబాబురాజు కాదు.. కన్నాల బాబు

యువత ఈ వైసీపీ పాలన మీద ఉన్న కోపాన్ని ఎవరిపై చూపించాలో తెలియక వేదన పడుతున్నారు. నా సమావేశాలకు ఎంతో ఉత్సాహంతో వస్తున్న వారి ఊపు చూసి ఒకటే చెబుతున్నా.. యువత అంతా ఈసారి జగన్ కు చెప్పండి.. నిన్ను ఓడించే దాకా తగ్గేదేలే అని.. ఇంటికి పంపే వరకు విశ్రమించేది లేదు అని చెప్పండి. ఓ చిన్న సోషల్ మీడియా పోస్టు పెడితేనే కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది. గడగడపకు కార్యక్రమంలో ఓ విద్యార్థి ఎమ్మెల్యే కన్నబాబురాజును ఫీజు రియంబర్సుమెంటు రాలేదని అడిగితే ఆ విద్యార్థిని చావబాదారు. ఈ ఎమ్మెల్యే సింహాచలం ఆలయ భూములను ఇష్టానుసారం ఆక్రమించి భవంతులు కడుతున్నారు. 22 ఏ లోని నిషేధిత భూములపైనా కన్నేశారంటే ఎంతకు తెగించారో అర్థం అవుతుంది. నియోజకవర్గంలో ఎవరు ఇల్లు కట్టుకోవాలన్నా ఈయనకు పర్సంటేజీ ఇవ్వాలని హుకుం జారీ చేశాడు. నేను పదేపదే చెబుతున్నది అదే. ఎంత గొప్ప చట్టాలు, రాజ్యాంగం తీసుకొచ్చిన పాలకుడు ఆలోచన చెడ్డది అయినప్పుడు ఎంత మంచి రాజ్యాంగం అయినా వృథా. వైసీపీ పాలనలో అదే జరుగుతోంది. ప్రకృతి సంపదను ఇష్టానుసారం వైసీపీ నాయకులు కాజేస్తున్నారు. వైసీపీ పాలన మొదలై, వారి గూండాయిజం ఎక్కువ అయినపుడు, అంతా భయంలో ఉన్నపుడు జనసేన ఈ రాష్ట్రం వెన్నెముకలో ధైర్యం నింపింది. పోరాడాలనే స్ఫూర్తిని రాజేసింది. అదే స్ఫూర్తిని పాలనలోనూ చూపిస్తాం. అదే కూటమి బలం అయింది. కూటమి పాలనలో గంజాయి రవాణా చేసిన వారిని, మత్తు పదార్థాలు యువతకు అలవాటు చేసిన వారిని వదిలిపెట్టబోం. పాలన మొదలైన 100 రోజుల్లోపే గంజాయి ముఠాలకి ముకుతాడు వేస్తాం. ఆడబిడ్డలు తలెత్తుకొని తిరిగేలా చట్టాలను కఠినతరం చేస్తాం. నేను సగటు మనిషిలా ఉండిపోవాలని రాజకీయాల్లోకి రాలేదు. సగటు మనిషికి కష్టం వస్తే వారి గొంతు అవడానికి వచ్చాను. వారి కన్నీళ్లకు అండగా నిలబడటానికి వచ్చానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# మహిళా పక్షపాతి చంద్రబాబు

**ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత - హర్షం వ్యక్తం చేస్తున్న మహిళాలోకం**

**పలుచోట్ల చంద్రబాబుకు మద్దతుగా మహిళల పాలాభిషేకాలు - టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని నేతల వెల్లడి**


విజయవాడలో


గోపాలపురంలో

విజయవాడ (చైతన్యరథం): ప్రజాగళం పేరుతో కూటమి అధినేతలు విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు రూపొందించిన దార్శనిక పత్రంగా ప్రజలు భావిస్తున్నారు. జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టో తుస్సుమనగా కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్‌గా నిలుస్తోంది. కూటమి మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రధాన్యత కల్పించడంతో రాష్ట్రంలోని మహిళలు పెద్దఎత్తున టీడీపీకి సంఘీభావం తెలుపుతున్నారు. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మహిళలు టీడీపీ నేతలతో కలిసి అధినేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. చంద్రబాబు మహిళా పక్షపాతి అని, మహిళలకు అనేక పథకాలు తీసుకురావడం గర్వంగా ఉందని అన్నారు. టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని పలువురు నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని మహిళలు స్పష్టం చేశారు.

**తెలుగుదేశంపార్టీకి మహిళలే మహాశక్తి**

మహిళా సాధికారత, స్వావలంబన కోసం అన్న ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిచ్చారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడ్డారు. మళ్లీ ఇప్పుడు వారికోసం మేనిఫెస్టోలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ కావడంతో ఏపీలో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తామని కూటమి తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. గతంలో డ్వాక్రా సంఘాలకు ఐదు లక్షల వరకు వడ్డీలేని రుణం ఉండగా జగన్ ప్రభుత్వం రూ.3 లక్షలకు కుదించింది. ఇప్పుడు ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం అందిస్తామని హామీ ఇచ్చింది. వైసీపీ పాలనలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరిపి ఇతర రాష్ట్రాలకు తరలించడంతో రాష్ట్రంలో భవననిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో ఉన్న ఉచిత ఇసుక విధానం మళ్లీ పునరుద్ధరిద్దస్తామని హామీ ఇవ్వడంతో జరిగింది. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు, 19 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఆర్థిక సాయం అందిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఇలా మహిళల కోసం మేనిఫెస్టోలో పథకాలు రూపొందించడంపై మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.


రాయదుర్గంలో


నరసరావుపేటలో


అమలాపురంలో


గుడివాడ మచిలీపట్నం పార్లమెంట్

# వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

**కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ - భీమవరం పులిమద్ది ప్రజాగళం సభలో ప్రసంగించిన ఎన్ఎండి ఫరూక్**

రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులను మెగా డీఎస్సీ అంటూ జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆరోపించారు. నంద్యాల మండలం భీమవరం గ్రామ టీడీపీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వహాబు, మాజీ ఎంపీటీసీ సుభాని, నాగరాజు మరియు పులిమద్ది గ్రామ టీడీపీ నాయకులు అమరేంద్రరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సుబ్బరాయుడు, మంగలి బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎన్నికల పర్యవేక్షకులు మాజీమంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, కలిసి ఇంటింటికి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన ఎన్ఎండి ఫరూక్‌కు స్థానిక మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్



మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేస్తుందన్నారు. తమకు అధికారమిస్తే యువతకు భారీగా ఉద్యోగాల కల్పనతో పాటు పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం పెడతామని చంద్రబాబు నిరుద్యోగులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.3వేల భృతి ఇస్తామన్నారు. 11 సార్లు డీఎస్సీ పెట్టిన ఘనత టీడీపీదేనని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నది కూటమి ధ్యేయమన్నారు. ఇవన్నీ జరగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అంతేకాకుండా గ్రామాలలో పట్టణాలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంచినీటి సమస్య రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య వీటన్నిటిని పరిష్కరించి మంచి సౌకర్యాలు ప్రజలకు కల్పిస్తామని తెలియజేశారు అలాగే మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్‌కి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రావారి పాలెం మండల సమగ్రాభివృద్ధే టీడీపీ ధ్యేయం

- కూటమి గెలిచిన వెంటనే భూహక్కు చట్టాన్ని రద్దు చేయడమే బాబు అజెండా
- తాగు, సాగునీరు సమస్యను పరిష్కరిస్తాం
- అర్హులైన వారందరికీ సూపర్ సిక్స్ పథకాలను చేరువ చేస్తాం
- ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో దగ్గుమళ్ళ ప్రసాదరావు, పులివర్తి నాని పిలుపు



చంద్రగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఎర్రావారి పాలెం మండల సమగ్రాభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రావారి పాలెం మండలంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పులివర్తి నాని ముఖ్య అతిథులుగా హాజరై ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు ఎర్రావారి పాలెం మండలానికి చేరుకున్న అభ్యర్థులకు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన సమావేశంలో అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పులివర్తి నాని మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ అంధకారంలోకి నెట్టబడిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన భూ హక్కు చట్టం వల్ల సామాన్య ప్రజలు తమ భూమిని కోల్పోవలసి వస్తుందని హెచ్చరించారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న సీఎం జగన్ను ప్రజలు ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇకపోతే ఎర్రావారిపాలెంలో తాగు, సాగునీటి సమస్య జటిలంగా ఉందని, దీన్ని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఏనుగుల బారి నుంచి అటవీ ప్రాంతాలకు సమీపంగా ఉన్న భూముల సంరక్షణకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, అన్నదాతలకు అండగా నిలుస్తామని చెప్పారు. అదే సమయంలో ప్రజా సంక్షేమాన్ని కోరి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరువ చేస్తామని పేర్కొన్నారు. తాను గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి నిధులు తీసుకొచ్చి ఎర్రావారి పాలెం మండలంలో చిన్న తరహా.., పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కర మార్గాన్ని చూపుతానన్నారు. తాను ప్రతి ఇంటికి ఓ కుటుంబ సభ్యుడిగా ఉంటూ.. అందరికీ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు పులివర్తి నాని. అంతేకాక ఎర్రావారి పాలెం మండలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసేందుకు పాటుపడతామని చెప్పారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన తమను ఎర్రావారి పాలెం మండలం ప్రజల ఆశీర్వదించాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఆత్మీయ సమావేశానికి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులకుతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కూటమి మ్యానిఫెస్టోతో వైసీపీ నాయకులు ఢీలా

- అన్ని వర్గాలను న్యాయం చేసేలా మ్యానిఫెస్టో ఉంది
- మా విజయం కాదు..మెజార్టీలు రెట్టింపు స్థాయిలో ఉంటాయి.. దగ్గుపాటి
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



అనంతపురం (చైతన్యరథం): కూటమి మేనిఫెస్టో విడుదలతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో సంబరాలు మిన్నంటాయి. అర్బన్ టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంది రెడ్డి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్ అన్న నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే విశేషంగా ప్రజల ఆదరణ లభిస్తోందని.. ఇప్పుడు విడుదల చేసిన పూర్తిస్థాయి మేనిఫెస్టో, సమగ్రంగా, సంపూర్ణంగా ఉందన్నారు. బీసీలకు రక్షణ చట్టం, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్ల ఖర్చు, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం వంటి వాటి మీద హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముస్లింలకు, కాపులకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రాధాన్యం ఇచ్చారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి వంటివి ఉన్నాయన్నారు. అన్ని వర్గాల వారు దీనిపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోవైపు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి మ్యానిఫెస్టోతో ప్రజలకు నమ్మకం వచ్చిందన్నారు. గతంలో జగన్ నవరత్నాలు అని చెప్పి మోసం చేశారన్నారు. రైతులు ముఖ్యంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి ప్రభుత్వం మరోసారి రాకూడదన్న భావనలో ఉన్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏపీలో సుపరిపాలన అందిస్తామని.. ఇప్పుడు ఇచ్చిన మ్యానిఫెస్టోలోని అన్ని అంశాలను నెరవేరుస్తామన్నారు..

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం!

- గుమ్మనూరు జయరాం



గుంతకల్లు (చైతన్యరథం) : చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం అన్నారు. నియోజక వర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు పట్టణం 18, 19, 20 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం వార్డులలో తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కావడం వల్ల రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కాబట్టి కచ్చితంగా అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంని, ఎంపీగా అంబిక లక్ష్మీనారాయణని గెలిపించాలని వార్డు సభ్యులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, ఆయన తనయులు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ గౌడ్, యువనాయకుడు ఆర్. అనిల్ గౌడ్, గుంతకల్లు పట్టణ మండల టీడీపీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు..

# తెలుగుదేశం పార్టీ ధ్యేయం ముస్లిం మైనారిటీల అభివృద్దే లక్ష్యం!

- ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి

ధర్మవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ధ్యేయం ముస్లిం మైనార్టీల అభివృద్దే లక్ష్యమని ఉమ్మడి హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికె పార్థసారధి తెలియజేశారు.

నియోజకవర్గం మైనారిటీల ఆత్మీయ సమావేశం ధర్మవరం పట్టణంలో ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రిషానవాజ్ హుస్సేన్, ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి, నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసుదన్ రెడ్డి, బిజెపి, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ.. మైనారిటీలకు అండగా నిలబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ, మైనారిటీలకు హజ్ హౌస్ నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీది, అంతేకాకుండా మైనారిటీలు రంజాన్ తోఫా, దూలహాన్‌తో పాటు సంక్షేమ పథకాలు అందించారు. మౌజన్, హిమమ్‌లకు గౌరవ వేతనం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడుదని తెలియజేసారు. అందుకే ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని శాసనసభ అభ్యర్థి సత్యాకుమార్ కమలం గుర్తుకు, పార్లమెంట్ అభ్యర్థిగా నాకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.



# పుట్టా సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరిన ఖాజీపేట యువత



మైదకూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో క్రిష్ణ చైతన్య రెడ్డి గంగిరెడ్డి(కిట్టు) ఆధ్వర్యంలో ఖాజీపేట మేజర్ పంచాయతీలోని బీసీ కాలనీకి చెందిన మదన్ మోహన్ రెడ్డి, సునీల్ కుమార్, ప్రశాంత్, వాసు, దస్తగిరి, ఫయాజ్, శాంతి, నాగరాజు వారి అనుచర వర్గం తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. యువత అంతా కష్ట పడి పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని, యువతకు ఎల్లవేళలా నా మద్దతు ఉంటుందని పుట్టా సుధాకర్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి టి మురలి మోహన్ రెడ్డి, డి ఆర్ మురలి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం పక్కన ఉంటారా.. అధర్మం పక్కన ఉంటారా

- వైసీపీ నాయకులు తేల్చుకోవాలి
- ఎమ్మెల్యే సోదరులతో మీకు నష్టం తప్పదు
- మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): వైసీపీ నాయకులు ధర్మం పక్కన ఉంటారా.. అధర్మం పక్కన ఉంటారో తేల్చుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. అనంతపురం రూరల్ మండలం, పాములాయి గ్రామానికి చెందిన 13కుటుంబాలనుంచి 45మంది అనంతపు రం క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో చేరారు. అలాగే తాటిచెర్ల గ్రామం నుంచి వైకాపా వైస్ సర్పంచ్ మల్లికా ర్జునతో పాటు ముగ్గురు, చెన్నేకొత్తపల్లి మండలం, యర్రోనిపల్లి గ్రామం నుంచి ఇద్దరు, ఆత్మకూరు మండలం, వద్దుపల్లి నుంచి ఒక్కరు పార్టీలో చేరారు. పరిటాల సిద్దార్థ సమక్షంలో కనగానపల్లి మండలం, బాలేపాళ్యం గ్రామం నుంచి 8మంది, అనంతపురం రూరల్ మండలం, ధర్మబిక్షం కాలనీ నుంచి 10మంది పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు వలన వైసీపీ నాయకులకు ఏం జరిగిందో ఆలోచించుకోవాలన్నారు. ఇంకా వారి వెంట ఉంటే మీకు నష్టం తప్పదన్నారు. మీకు ఎవరు న్యాయం చేస్తారో, మీ గ్రామాలను ఎవరు అభివృద్ధి చేస్తారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో భవిష్యత్ లో వైసీపీ అనే పార్టీ ఉండేదని చెప్పుకునే రోజులు వస్తాయన్నారు...



# టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైసీపీ క్లీన్ బౌల్డ్

- పింఛను రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, డయాలసిస్ పేషంట్లకు రూ.10వేలు ఫించను
- ప్రతి వర్గానికి మేలు చేసేలా ఉమ్మడి మ్యానిఫెస్టో
- 16వ డివిజన్ పర్యటనలో తూర్పు నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకులు కలిసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైఎస్సార్సీపీ రాష్ట్రంలో క్లీన్ బౌల్డ్ అవ్వడం ఖాయమని బీజేపీ, జనసేన బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం బాలాజీ నగర్ కొత్త ఆంజనేయస్వామి గుడి ఏరియాలో బుధవారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించా ల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల వారి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ఫించను మొత్తాన్ని రూ.4 వేలు ప్రతి నెలా ఒకటో తేది ఇంటికి తీసుకువచ్చి ఇస్తామని చెప్పడంలోనే చంద్రబాబునాయుడికి ప్రజా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగులను విస్మరించారని చెప్పారు. కాని చంద్రబాబునాయుడు వారి సంక్షేమాన్ని కూడా మార్చిపోకుండా దివ్యాంగులకు పింఛను నెలకు రూ.6 వేలు ఇస్తామని ప్రకటించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి దివ్యాగుంలకు ద్రోహం చేశాడన్నారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులందరూ సాధారణ పింఛనుదారుల కంటే వికలాంగులకు ఎక్కువ మొత్తంలో ఫించను సొమ్ము అందజేశారన్నారు. వంద శాతం పక్షవాతం ఉన్న వారు, డయాలసిస్ చేయించుకునే వారికి నెలకు రూ.10 వేలు పింఛను ఇస్తామని చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. సంపదను ఏవిధంగా సృష్టించి సంక్షేమ పథకాలను అందచేస్తామనేది చంద్రబాబు స్పష్టంగా వివరించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా కల్తీ మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా నాణ్యమైన మద్యాన్ని విక్రయించడం జరుగుతుందని చెప్పారు. యువకులకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమం చేయాలని చంద్రబాబునాయుడ చూస్తున్నాడన్నారు. ఎన్నికలు వస్తైద్దా జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఈ మార్పులు తప్పవని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గం మొత్తంలో జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం చాలా చక్కగా ఉందన్నారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణను ఎక్కడైతే అవమానించారో అక్కడకు వారిని గౌరవంగా తీసుకువెళ్ళాలని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని చెప్పారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. కులాలు, కూటమిల మధ్య చిచ్చుపెట్టాలని జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నించారని అన్నారు. కాని కూటమి సక్సెస్ అయ్యిందని చెప్పారు. కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పవన్కల్యాణ్, చంద్రబాబునాయుడు ఎక్కడకు వెళ్ళినా లక్షలాదిగా ప్రజలు వస్తున్నారని చెప్పారు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రతి అంశం పేదలకు మేలు చేసేవిధంగా ఉన్నాయని చెప్పారు. పింఛనుదారులకు నెలకు రూ.4 వేలు ఇస్తామని, దివ్యాంగులకు రూ.6 వేలు, పక్షవాతం వంద శాతం ఉన్న వారికి రూ.10 వేలు ఫించను ఇస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో చెప్పారన్నారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, వెలగపూడి శంకర్బాబు, పోతంశెట్టి నాగేశ్వరరావు, రత్నం రమేష్, చందు శివరామకృష్ణ, ముమ్మనేని ప్రసాద్, ఏనుగుదాటి కాటమరాజు, బుజ్జి, రత్నశేఖర్, ఝాన్సీరాణి, చందు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి అబద్ధాలు ఆడుతున్న జగన్ రెడ్డి

- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిసిగ్గుగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను 99 శాతం నెరవేర్చామని బహిరంగ సభల్లో అన్ని అసత్యాలు పలుకుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలోని జగనన్న కాలనిలో దళితులకు కేటాయించిన ఇళ్ళ నిర్మాణంలో పునాలదుల స్థితిలోనే మొక్కలు గడ్డి మొలచి, ఇనుము తుప్పు పట్టి ఉన్న ఇళ్ల వద్ద సెల్ఫీ దిగి వీటిని పూర్తి చేసే దమ్ముందా వైసీపీకి ఉందా? అని ఛాలెంజ్ విసిరారు. ఎన్నికలో మ్యానిఫెస్టోలోనే కాక ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా 28 లక్షల ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిన జగన్... ఒక్క ఇంటిని కూడా పూర్తి చేయకుండానే 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామని 16 లక్షల ఇళ్లకుపైగా నిర్మానం చేపట్టామని అబద్ధాలు చెప్పడం దారుణమన్నారు. జగనన్న సెంటు పట్టాల పేరుతో ఊరికి దూరంగా ఎటువంటి వసతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం... ఎందుకు వాటిని పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మానం జరగలేదని, దీనిపై చర్చిం చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అని శ్యామ్ వ్యాఖ్యానించారు. దళితుల, బిసిల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుందని శ్యామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతిఒక్కరికి పట్టాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వ రరావు, బూత్ ఇన్‌ఛార్జ్ రాగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇది విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య పోరాటం

## ఎవరికి ఓటువేయాలో ఆలోచించండి : ఇంటూరి

- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే చంద్రబాబు రావాలి
- దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమికి భారీమద్దతు



**కందుకూరు (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల కోసం జట్టుగా ఏర్పడి, ప్రజల ముందుకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజా మద్దతు వెల్లువెత్తుతోంది. కందుకూరు పట్టణంలో, ఇటీవల జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వైసీపీ నాయకుడు దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో స్థానికులు... జనసేన పార్టీలో చేరి తద్వారా కూటమికి మద్దతు ప్రకటించారు. పట్టణంలోని బలిజపాలెంలో మంగళవారం రాత్రి కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించగా... నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, ఒంగోలు మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇటీవల కందుకూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి... నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపటంపై నోరు మెదపలేదని విమర్శించారు. కందుకూరు అభివృద్ధిపై వైసీపీ నేతలకు చిత్తశుద్ధి లేదని, అభివృద్ధిని కాంక్షించే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. శివరాం మాట్లాడుతూ.. మూడు పార్టీల కలయిక రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించబోతోందని, పవన్ కళ్యాణ్ రాకతో యువతలో ఉత్సాహం వచ్చిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గంజాయి, మద్యం మత్తులో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, దీనికి అంతటికి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనే కారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి, మార్పు తెచ్చుకుని, రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో దారం కృష్ణ, వెంకటరమణయ్య, మధు, గోకరాజు శ్రీను, హరికృష్ణ, నరసింహం, ఏకాంబరం చినమస్తాన్, మేడా మధు నరసింహారావు, పంది మాలకొండయ్య, ఏకాంబరం శ్రీను, సాయి, శెట్టి కొండయ్య, నరసింహారావు, కామాక్షి నాయుడు, నారిశెట్టి కృష్ణారావు, దామా సాంబయ్య, కోటు వెంకటరమణ త్రిపురం సాంబయ్య, ఇంకా భారీ సంఖ్యలో కూటమికి మద్దతు తెలిపారు. అంతకుముందు స్థానిక పడమర ముఖ శివాలయంలో నాగేశ్వరరావు, ఇతర నేతలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు పాలంకి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, జనసేన జిల్లా నాయకులు దేగా దొరస్వామినాయుడు, ఇంకా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉమ్మడి మేనిఫెస్టో

- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు



**గురజాల (చైతన్యరథం):** గత మంగళవారం ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ నేత సిద్ధార్థనాథ్ సింగ్‌ల సమక్షంలో విడుదలైన ఉమ్మడి మేనిఫెస్టో అన్ని వర్గాలను అకట్టుకునేలా ఉందని టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడిగా విడుదల చేసిన ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో %-% 2024ను ప్రజలు సైతం స్వాగతిస్తున్నారని అన్నారు. ఇందులో ఒక్కో పథకం ఒక్కో రీతిలో రాష్ట్ర ప్రజలను అకట్టుకునేలా ఉందని అన్నారు. ఇటీవల వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఏ వర్గాన్ని ఆకట్టుకునేలా లేకపోగా సొంత పార్టీ నేతలే వైసీపీ మేనిఫెస్టోపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో పెన్షన్ మొదటి మూడేళ్లు రూ.3000 ఇచ్చి... చివరి రెండు సంవత్సరాల పాటు ఏడాదికి రూ.250 చొప్పున పెంచి రూ.3500 మాత్రమే పెన్షన్ అందిస్తామని చెప్పారని, అదే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచే రూ.4000కు పెంచి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు కలిగిన వారికి రూ.10 వేలు పెన్షన్ ఇస్తామని కూటమి తమ మేనిఫెస్టో హామీ ఇవ్వడాన్ని పెన్షనర్లు స్వాగతిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందించనున్నారని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి ఏడాదికి రూ.15,000 చొప్పున అందించడంతో పాటు, రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఉందిచనున్నారని అన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయంతో పాటు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి తాగునీరు, డీఎస్సీ నిర్వహణ, రాజధాని అమరావతి కొనసాగింపు, పోలవరం పూర్తి, పరిశ్రమల ఏర్పాటు వంటి ఎన్నో ప్రధానమైన హామీలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ మేనిఫెస్టోను రూపొందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు యరపతినేని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్మార్గ ప్రభుత్వంపై తిరగబడదాం... తరిమికొడదాం

- ఎన్నికల వేళ ప్రత్యేక కరపత్రాన్ని రూపొందించిన టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్
- ఆవిష్కరించిన అధినేత చంద్రబాబునాయుడు



కోడుమూరు /హైదరాబాద్ (చైతన్య రథం): ఏపీలో కొన సాగుతున్న వైసీపీ దుర్మార్గమైన పాలనను ఎండగట్టమే లక్ష్యంగా తిరగబడదాం... తిరిమి కొడదాం అంటూ టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమన్ గౌడ్ అధ్వర్యం లో ప్రత్యేక కరపత్రాన్ని రూపొందించారు. ఈ కరప్రతాన్ని ఇటీవల టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. గత సోమ వారం కర్నూలు జిల్లా కోడుమూరు అంసెంబ్లీ నియోజకవర్గం, గూడూరు మండల కేంద్రంలో పర్యటిస్తున్న అధినేత చంద్రబాబును కలిసిన రామన్ గౌడ్ తాను ప్రత్యేకంగా రూపొందించిన తిరగబడదాం... తరిమికొడదాం అనే కరపత్రాన్ని అధినేత చంద్రబాబు చేతులు మీదుగా ఆవిష్కరింప జేశారు. ఈ కరపత్రంలో 2014 నుండి 2019 వరకు ఏపీలో టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి... 2019 - 2024 వరకు వైసీపీ హయాంలో జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అరచపరిపాలనను ఎండగడుతూ అనేక అంశాలను రూపొందించడం జరిగిందని రామన్‌గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీలో టీడీపీ గెలుపు కోసం తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని రామన్ గౌడ్ కోరారు.

## మామిడాడ మాజీ సర్పంచ్ వేగి రాంబాబు వైసీపీకి రాజీనామా

- జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరిక



జగ్గంపేట (చైతన్యరథం) : జగ్గంపేట మండలం మామిడాడ గ్రామ మాజీ సర్పంచ్ వేగి రాంబాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి టిడిపి కండువాతోస్వాగతంపలికిన నెహ్రూ ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టినట్టు ప్రజల ఆస్తులు కూడా తాకట్టు పెట్టుకుని ఆస్తులు కూడబెట్టు కోవాలనే దుర్మార్గపు ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఉన్నాడని. పిచ్చోడి చేతిలో రాయి అన్న చందంగా ముఖ్యమంత్రి జగన్ అస్తవ్యస్త పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. మన ఆస్తి పేపర్లు జగన్ దగ్గర పెట్టుకుని మనకు జీరాక్స్ పేపర్లు ఇవ్వడం ఏంటో ఎవ్వరికీ అర్థం కావడం లేదన్నారు. పైగా ప్రజల ఆస్తులు కొట్టేయడానికి కొత్త రకం జీవో విడుదల చేసి దానిని కోర్టు పరిధిలోకి రాకుండా చేస్తున్నారన్నారు. ఇకపై వైసీపీ నాయకులు కావాలనుకుంటే ఎవరి ఆస్తులనైనా కబ్జా చేసుకునే విధంగా జగన్ వ్యూహ రచన చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి వేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురవుతాయో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓట్లేసి తనను, గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాసులు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పెంటకోట సత్యనారాయణ, వేగి రామకృష్ణ, దేశెట్టి శ్రీనివాస్, దాడి వెంకటేశ్వరరావు, బొడ్డేటి సుమన్, మద్దాల దుర్గబాబు, అల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో నసీర్ గెలుపు కోసం కృషి చేస్తాం

- కాపుల సత్తా చూపిస్తాం : డేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): కాపుల సత్తా చూపించి, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నసీర్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. బుధవారం డేగల ప్రభాకర్ అధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ కాపు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పు ఉమ్మడి అభ్యర్థి నసీర్ హాజరైయ్యారు. తూర్పు నియోజకవర్గంలో నసీర్ గెలుపుపై సమావేశంలో కూటమి పార్టీ కాపు నాయకులూ చర్చించారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం పొన్నూరు రోడ్డులోని బి కన్వెన్షన్ తూర్పు నియోజకవర్గ కూటమి కాపు నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... కాపు సోదరులందరు కలిసి కూటమి గెలుపుకు కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి ఉంటుందని అన్నారు. వైసీపీ పాలనలో కాపులను కేవలం ఓటు బ్యాంకు గానే వినియోగించుకున్నారన్నారు. చంద్రన్న హయాంలో కాపులకు అనేక సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. కాపులకు ఎలాంటి సమస్య వచ్చిన నేను ముందుంటానని ప్రభాకర్ హామీ ఇచ్చారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... కాపుల సంక్షేమానికి పనిచేస్తానని, కాపు భవనాలకు,



హాస్టల్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాపు సోదరులందరు కూటమికి గెలుపుకి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా నాయకురాలు పాకనాటి రమాదేవి, బీజేపీ నాయకులు శనక్కాయల ఉమాశంకర్, యర్రగోపు నాగేశ్వరావు, కార్పొరేటర్ పోతురాజు సమత, బిట్రగుంట మల్లికా, మేకల రవీంద్ర, కొలగని సుబ్బారావు, జాడ సురేష్, శేఖర్, ఐలా శ్రీను, పోతురాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి మేనిఫెస్టో ఓ సెల్ఫ్ డబ్బా

- గిరిజనులకు మేలుచేసేలా కూటమి మేనిఫెస్టో : ఎం.ధారునాయక్

మాచర్ల (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఓ సెల్ఫ్ డబ్బా అని, వైసీపీ మేనిఫెస్టో ఏ వర్గం ప్రజల్ని ఏమాత్రం ఆకట్టుకోలేకుండా ఉందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. గత మంగళవారం కూటమి అధ్వర్యంలో విడుదలైన మేనిఫెస్టో అన్నివర్గాలను ఆకట్టుకోవడమే కాకుండా గిరిజనులకు ఎంతో మేలు చేసేదిలా ఉందన్నారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ధారునాయక్ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో 63 మంది గిరిజనులను హత్య చేశారని, 1700 గిరిజనులపై దాడులకు తెగబడ్డారని అన్నారు. రాష్ట్రంలో 500 మంది గిరిజన జనాభా ఉన్న తండాలు, గూడాలు కేవలం 165 మాత్రమే ఉన్నాయని జగన్‌రెడ్డి తన మ్యానిఫెస్టోలో చెప్పడం దుర్మార్గమని, ఇంత కంటే పచ్చి అబద్ధం ఇంకోటి ఉండదని అన్నారు. తండాల్లో, గూడేల్లో ఇళ్లు లేవని 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు కోతలు కోసిన జగన్‌రెడ్డి గిరిజనులందరికీ ఉచిత కరెంటు ఇవ్వాలని కోతలు కోయడం దారుణమన్నారు. ఐదేళ్లలో ఒక బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ చేయని వైసీపీ ప్రభుత్వం... 497 సచివాలయాల్లో వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకోవడం ఆయన భావ దారిద్ర్యానికి నిదర్శనమన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం, సబ్‌ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తామని చెప్పడం, జీ.వో నెం.3 పునరుద్ధరణ, బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీ లాంటి అంశాలతో కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతుంటే... జగన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఇలాంటి అంశాలు ఏవి ప్రస్తావించకపోవడం



గిరిజనుల పట్ల ఆయన వ్యతిరేకతను సూచిస్తుందన్నారు. మంత్రూబాయి లాంటి గిరిజన మహిళలను హత్య చేసిన వైసీపీ నాయకులను న్యాయస్థానాల ముందు నిలబెడుతామని కూటమి మ్యానిఫెస్టోలో చెప్పడం గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఉందని, గిరిజనుల న్యాయమైన డిమాండ్లు, రాజ్యంగబద్ద హక్కులకు రక్షణ కావాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 16 సంక్షేమ పథకాలను మరలా పునరుద్ధరించుకోవాలని, వచ్చే ఎన్నికల్లో గిరిజనులు ఆలోచించి తమకు న్యాయం చేసే తెలుగుదేశం కూటమికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎం.ధారునాయక్ పిలుపునిచ్చారు.

## నియోజకవర్గంలో కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరిని గెలిపించాలి : మాజీ మంత్రి కె.ఎస్ జవహర్

మచిలీపట్నం (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మచిలీపట్నం నియోజవర్గం నందు జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని అర్థిస్తూ స్థానిక బలరాముని పేటలో మాజీ మంత్రివర్యులు జవహర్ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు దాడులు ఎక్కువగా గురవు తున్నాయని, దళితులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారిని ఆర్థికంగా దెబ్బతీశారని పేర్కొన్నారు . జగన్ ప్రభుత్వంలో ఆక్రమణ గురవు తున్న బడుగు బలహీన వర్గా లకు అండగా తెలుగుదేశం ఉంటుందంటూ అందుకే వారి సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు



చేపట్టారని చెప్పారు. అదేవిధంగారానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టితే జగన్ ప్రభుత్వంలో నిలిపివేసిన సబ్ ప్లాన్ నిధులను, సంక్షేమ పథకాలను పునరుద్దిస్తానావని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని ఇప్పటికే మేనిఫెస్టో ద్వారా చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలంతా ఆర్థికంగా సామాజికపరంగా ముందుంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, ప్రధాన కార్యదర్శి పిప్పల కాంతారావు, 42వ డివిజన్ ఇంచార్జ్ బండారు నాని, చిట్టూరి యువరాజ్, దేవరపల్లి అనిత, బుర్కా బాలాజీ, వసంత కుమారి, చిన్నం శేఖర్, లింగం విజయ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడ గడ్డపై పసుపు జెండా పాతుతాం

- గడ్డం గ్యాంగ్ ఆగడాల నుండి నియోజకవర్గాన్ని కాపాడుకుంటాం
- గుడివాడ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రామును గెలిపించి చూపిస్తామన్న నందమూరి రామకృష్ణ



గుడివాడ (చైతన్యరథం): అన్న నందమూరి తారక రామారావు పుట్టి పెరిగిన గుడివాడ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి కూటమి సత్తా చూపిస్తామని నందమూరి రామకృష్ణ ఛాలెంజ్ చేశారు. దశాబ్దాలుగా నియోజకవర్గానికి పట్టిన గడ్డం గ్యాంగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు, వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి గుడివాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గానికి గడ్డం గ్యాంగ్ అరాచకాలను మరో పది రోజుల్లో వదిలిస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా గుడివాడ నియోజకవర్గం ముందుకు నడుపుతామన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని, కొడాలి నాని నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతతకు నిలయంగా ఉండే గుడివాడ నియోజకవర్గాన్ని రౌడీలు కబ్జాకోర్లు గంజాయి బ్లేడ్ బ్యాచ్ లకు నిలయంగా మార్చాలని నందమూరి రామకృష్ణ ధ్వజమెత్తారు.

## సామాన్యులకు అండ తెలుగుదేశం జెండా

- వచ్చే ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడిస్తాం
- అయ్యంకి గ్రామంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో పామర్రు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి చూపుతామని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అయ్యంకి గ్రామంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. గ్రామ గ్రామానా పసుపు జెండా రెపరెపలాడుతోందని, జూన్ 4న ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి జెండాను రెపరెపలాడించడం తథ్యమని పేర్కొన్నారు. కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవు తుందన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, నియోజకవర్గం పరిశీలకులు గుండు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర,బిజెపి నాయకులు పోలన అశోక్ కుమార్, గొట్టిపాటి శ్రీధర్, జనసేన మండల అధ్యక్షులు చలమశెట్టి శ్రీనివాసరావు,తాత నారాయణ, మండల కార్యదర్శి వీరంకి దాస్,రాజులపాటి పెద్దమస్తాన్, కుంభ శ్రీనివాసరావు,తాత దుర్గ ప్రసాద్,గుమ్మడి ప్రసాద్,బిజెపి మండల అధ్యక్షులు కిరణ్,శీలం బాబురావు,గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి వెంకటేశ్వర రావు, సుబ్బారావు,అయ్యంకి జయరాజు, దేవినేని రమేష్, తుమ్మల రాజా,చౌటపల్లి వాసు,మురారి నాగరాజు,తాత ప్రభాకర్,జనసేన నాయకులు, బిజెపి నాయకులు,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామర్రులో కూటమి జెండా ఎగరేస్తాం

- తోట్లవల్లూరులో వీరంకి వెంకట గురుమూర్తి ఎన్నికల ప్రచారం



పామర్రు (చైతన్యరథం): పామర్రు నియోజక వర్గంలో ఎన్డీఏ కూటమి జెండా ఎగుర వేస్తామని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. తొట్లవల్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపనా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి, జగన్‌రెడ్డి అరాచకాన్ని అణగదొక్కుదామని పిలుపు నిచ్చారు. గత ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి అధికారం లోకి వచ్చాక జగన్ రెడ్డి ప్రజల్ని పిచ్చోళ్లుగా చూస్తున్నాడు. పేదల పాలిట రాక్షసుడిలా మారాడన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపబోతున్నామన్నారు. జగన్ రెడ్డి ధరల బాదుడు, పన్నుల పోటు తప్ప.. ప్రజల బాగోగుల్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తోట్లవల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గొరిపర్తి గోపయ్య తోట్లవల్లూరు గ్రామ సెక్రెటరీ వల్లూరు రాంబాబు తోట సాయి తోట్లవల్లూరు మండల రైతు అధ్యక్షులు నెక్కలపూడి మురళి, తోట్లవల్లూరు గ్రామ ఉపాధ్యక్షుడు మహ్మద్ సాలిహ, వల్లూరు ఏసు వీరంకి కృష్ణ ఎండి దౌల వల్లూరు వీరంకి నాగార్జున కొణతం తరుణ్ డొక్కు శివ డొక్కు నాగయ్య గరిక ఏడుకొండలు క్లస్టర్ కిరణ్ వెలివెల త రుణ్ చిరుమామిళ్ల మోహన్ మంజు రమణ మహిళా శక్తి మెంబర్స్ గోలి సింహాచలం పద్మజ నేతాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనరంజకంగా కూటమి మేనిఫెస్టో

- సర్వజనుల సంక్షేమం కోసం బాబును మళ్ళీ రప్పిద్దాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో విడుదల చేసిన మేనిఫెస్టో జనరంజకంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సర్వజనుల సంక్షేమం కోసం బాబును మళ్ళీ రప్పిద్దామని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టో జనరంజికంగా ఉందని, సమాజంలోని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా, సంక్షేమ ఫలాలు అందేలా రూపొందించారని తెలియజేశారు. ముఖ్యంగా బీసీలకు, మైనార్టీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పథకం ఆయా వర్గాల వారికి ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తుందని తెలిపారు. సమాజంలోని ప్రతిఒక్కరూ రాష్ట్రాభివృద్ధి కోసం సంక్షేమ పథకాల అమలు కోసం, మహిళల భద్రత కోసం, బాబుని మళ్లీ రప్పిద్దామని ముక్తకంఠంతో అంటున్నారు అని తెలిపారు. ఏపీలోని 16 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ఫీజురీయింబర్స్‌మెంట్ అందించిందని, కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం కేవలం 8 లక్షల మందికి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి కష్టపడిపోతుందన్నారు. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి ఉందని, ఈ సమయంలో టీడీపీ ప్రభుత్వం సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులను అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా విదేశీ చదువులను అందించిందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికీ విదేశీ విద్య అందించకపోవడమే కాకుండా ఆ పథకాన్ని రద్దు చేశారని, ఇది దళిత వర్గాలని మోసం చేయడం కాదని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రూ.5లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇచ్చారని, కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రుణాలను కేవలం రూ.3లక్షలకు కుదించి మహిళలని మోసగించారని అన్నారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం అంగన్వాడీల జీతాలు రూ.6300 పెంచడం జరిగిందని, కానీ వైసీపీ ప్రభుత్వం జీతాల పెంపుకు హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు అందించడం జరిగిందని, కానీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేషన్ లోన్లను ఇవ్వడం పూర్తిగా రద్దు చేశారని అన్నారు. క్వార్టర్ బాటిల్ మద్యం ధర టీడీపీ హయాంలో రూ.60 ఉంటే జగన్ మోహన్ రెడ్డి మాత్రం అదే క్వార్టర్ బాటిల్ ధరను రూ.120 పెంచారు. అంతేకాకుండా జగన్ కేవలం జే బ్రాండ్ లను తీసుకుని వచ్చి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారు.. ఈరోజు నాసిరకం మద్యం తాగి హాస్పటల్లో చికిత్స పొందుతున్న వేలాదిమంది ప్రాణాలతో జగన్ చెలగాటం ఆడుతున్నారు మండిపడ్డారు.

### అవనిగడ్డ అభివృద్ధి జరగాలంటే

# మండలి బుద్ధప్రసాద్‌ను గెలిపించండి

- రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు
- మండలి బుద్ధప్రసాద్‌కు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందజేసిన "ఆళ్ల"



**అవనిగడ్డ (చైతన్యరథం):** నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో అవనిగడ్డలో ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి, మాజీమంత్రి, డిప్యూటి స్పీకర్ మండలి బుద్ధప్రసాద్‌ను గెలిపించాల్సిన చారిత్రాత్మక అవసరం నియోజవర్గ ప్రజలపై ఉందని రాష్ట్ర టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుధవారం సాయంత్రం అవనిగడ్డలోని ఆయన స్వగృహంలో రాష్ట్ర టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో కృష్ణా తూర్పుడెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, కృష్ణాడెల్టా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వీరమాచనేని భవానిప్రసాద్, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రమణ్యేశ్వరరావు తదితరులు కలిసి స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు మాట్లాడుతూ... 2014 - 2019లో శాసనసభ డిప్యూటి స్పీకర్‌గా మండలి బుద్ధప్రసాద్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష సేవలు అందించారని, గతంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖామంత్రిగా ఉమ్మడి కృష్ణాజిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారని, అవనిగడ్డ నియోజకవర్గంలో మచిలీపట్నం - కోడూరు రహదారిలో ఉల్లిపాలెం - భవానిపురం దగ్గర వారధి నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని, మోపిదేవి నుండి విజయవాడ వరకు కరకట్ట రెండువరుసల రహదారి, భావదేవరపల్లిలో ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల, ఘంటసాలలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేశారని, నాగాయలంకలో జలక్రీడల కేంద్రం తదితర అభివృద్ధి పనులు చేశారని 2019 - 2024లో కుంటుపడిన అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ను మరల అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన చారిత్రాత్మక అవసరం అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలపై ఉన్నదని అన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణికుమార్, అవనిగడ్డ మాజీ యంపిపి బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ మ్యానిఫెస్టో

- ఏకమై చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలి : ఎంబీ.ఎస్ శర్మ

**ఏలూరు (చైతన్యరథం):** బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ మ్యానిఫెస్టోలో పలు హామీలు పొందుపర్చారని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, ఏలూరు పార్లమెంట్ టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ డా. ఎంబీ.ఎస్ శర్మ అన్నారు. మంగళవారం టీడీపీ కూటమి విడుదల చేసిన ప్రజాగళం మ్యానిఫెస్టో పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఏలూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...బ్రాహ్మణులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే అధికారంలోకి రాగానే హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు నిర్ణయం హర్షదాయకరమన్నారు. ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం ఉండేలా చట్టం చేస్తామని, వార్షిక ఆదాయం రూ.50 వేల పైబడి ఉన్న ఆలయాల్లో అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు, వార్షిక ఆదాయం రూ.50 వేల లోపు ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ధూప, దీప నైవేద్యం క్రింద రూ.10 వేలకు పెంచుతామన్నారు. వైదిక, ఆగమ శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తామన్నారు. తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూల అధరకాలైన వేయి కాళ్ళ మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ చేపడతామన్నారు. దేవాలయాలకు రక్షణ కల్పించటమే కాక వైసీపీ హయాంలో హిందూ దేవాలయపై దాడులు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అందుకోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. పురోహితులను, వంట బ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించి, గౌరవిస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ని బలోపేతం చేసి



బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి సహా అన్ని దేవాలయాల్లో అర్చకులతో పాటు ఒక బ్రాహ్మణుణ్ణి ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమిస్తామన్నారు. తద్వారా ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా ఉంటాయన్నారు. బ్రాహ్మణులూ అపరకర్మలు చేసుకోవ డానికి ప్రతి నియోజకవర్గంలో ఒక బ్రాహ్మణ భవనం కట్టించి ఇస్తామన్నారు. దీని ద్వారా వైదిక సంప్రదాయం నిరాటంకంగా సాగుతుందన్నారు. వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం పథకం క్రింద రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. చంద్రబాబు నాయుడుతోనే బ్రాహ్మణ సంక్షేమం సాధ్యమని బ్రాహ్మణులంతా ఏకమై ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని శర్మ పిలుపునిచ్చారు.


మీ ఇల్లు
జాగ్రత్త..
వైసీపీ కన్ను పడింది.